ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -301 పేజీలు - 8 వెల - 03/- ఆదివారం 15 ఫిబ్రవరి 2026

# అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు

## బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

- రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు
- రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు
- మూలధన వ్యయం రూ. 53,915 కోట్లుగా అంచనా
- రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు
- విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు
- రోడ్లు, పోర్ట్సు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు
- ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు
- జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు
- మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు
- అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు
- పోలవరం రూ.6,105 కోట్లు కేటాయింపు
- విభజన సమస్యలతో పాటు,
- గత ఐదేళ్ల నష్టాలను అధిగమించేలా ముందుచూపు
- బడ్జెట్ అంటే కేవలం లెక్కులు మాత్రమే కాదు



**అమరావతి,ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**
2026-27కు సంబంధించిన వార్షిక బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఏపీ అసెంబ్లీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. వరుసగా మూడోసారి ఆయన బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు. ఒకసారి ఒటాన్ అకౌంట్ బడ్జెట్.. రెండు సార్లు పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన పయ్యావుల.. రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు, మూలధన వ్యయం మిగతా 2లో.



# రూ.1,60,504 కోట్ల పనులకు కేంద్ర కేబినేట్ ఆమోదం

- అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం
- ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ. 1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. మిగతా 2లో.

# బడ్జెట్ అంతా అంకెల గారడీ

- ప్రజలకు ఉపయోగపడేలా లేదు
- ప్రజల ఆసక్తిని నీరుగార్చిన బడ్జెట్
- విమర్శలు గుప్పించిన వైసిపి నేత బొత్స



అమరావతి,ఫిబ్రవరి14:
2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. వైసీపీ శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ బ్జడెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శాసనమండలి మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, ఈ బడ్జెట్ ప్రజల ఆశలను నెరవేర్చలేదని ఆరోపించారు. బడ్జెట్ కోసం ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారని, మిగతా 2లో.

# రేపు రాష్ట్రానికి బిల్‌గేట్స్


- సచివాలయంలో సీఎం, మంత్రులతో భేటీ!
- ఆర్టీజీఎస్ ఫలితాలను ఆయనకు వివరించనున్న చంద్రబాబు
- ఉండవల్లిలో వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించనున్న గేట్స్ బృందం



**అమరావతి, ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**
మిలిందా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్ గేట్స్ నేతృత్వంలో ఫౌండేషన్ ప్రతినిధుల బృందం సోమవారం రాష్ట్రంలో పర్యటించనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర సచివాలయానికి రానున్న ఈ బృందంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేశ్‌తో పాటు మంత్రులు, వివిధ శాఖల అధికారులు సమావేశమవుతారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై ఈ సమావేశంలో చర్చిస్తారు. మిగతా 2లో.

# రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే


- సీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయింపు
- అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీగా అబివృద్ధి
- మీడియాతో చంద్రబాబు వెల్లడి



అమరావతి,ఫిబ్రవరి14(ఆర్ఎన్ఎ):ద
రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేలంతా సంతోషంగా ఉన్నారని సీఎం అన్నారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీ లాబీలో మీడియాతో మాటామంతీ జరిపారు. ఈ సందర్భంగా అమరావతి అభివృద్ధిపైనా, ప్రకాశం, రాయలసీమ అభివృద్ధి మిగతా 2లో.

## శ్రీ మహానందీశ్వర దేవస్థానం

మహానంది, నంద్యాల జిల్లా





2026-మహాశివరాత్రి
వార్షిక బ్రహ్మోత్సవములు
తేది: 13.02.2026 నుండి 18.02.2026
వరకు అత్యంత వైభవముగా జరుగును.

| తేది & వారము | ఉదయం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| 13-02-2026 శుక్రవారం | | ధ్వజారోహణం | మయూర వాహన సేవ |
| 14-02-2026 శనివారం | సూర్యప్రభ వాహన సేవ | | సింహ వాహన సేవ |
| 15-02-2026 ఆదివారం | రావణ వాహన సేవ | | నంది వాహన సేవ |
| మహాశివరాత్రి: రాత్రి గం. 10:00ల నుండి లింగోద్భవ కాల మహారుద్రాభిషేకము తెల్లవారుఝాము గం.4:00ల నుండి శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము | | | |
| 16-02-2026 సోమవారం | శేష వాహన సేవ | | పుష్పపల్లకి సేవ |
| 17-02-2026 మంగళవారం | అశ్వ వాహన సేవ | రథోత్సవము | పుష్పశయనోత్సవము |
| 18-02-2026 బుధవారం | మహాపూర్ణహుతి & నాగబలి పూజ | త్రిశూల స్నానము ధ్వజ అవరోహణం | తెప్పోత్సవం |



శ్రీ ఎన్.శ్రీనివాస రెడ్డి గారు
కార్యనిర్వహణాధికారి

కావున భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి శివరాత్రి బ్రహ్మోత్సవములను ప్రత్యక్షముగా వీక్షించి సకల ఐశ్వర్యములను పొందగలరని కోరుచున్నాము. మరియు దేవస్థానము నందు నిర్మించబోవు వసతి గదులు, కాటేజీలు నిర్మించుటకు మరియు దేవస్థానము నందలి నిత్యాన్నదాన పథకమునకుగాను మహోన్నత మహారాజ పోషకులు రూ.1,00,116/-మహారాజ పోషకులు రూ.51,116/-, రాజ పోషకులు రూ.25,116/-, పోషకులు రూ.5,116/- విరాళములుగా చెల్లించి శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

# వ్యవసాయంతోనే ఆర్థికరంగం బలోపేతం

- దేశ వ్యవసాయ రంగంలో ఎపి వాటా 10 శాతం
- వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధింపు
- పీఎం కిసాన్ పథకం కింద రూ.6,600 కోట్లు
- వ్యవసయా బడ్జెట్ ప్రవేశ పెట్టిన అచ్చన్నాయుడు



**అమరావతిఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**
2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. మిగతా 2లో.

# అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

రూ. 53,915 కోట్లుగా అంచనా వేశారు. రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు, ద్రవ్య లోటు రూ. 75,868 కోట్లుగా అంచనా వేశారు. అయితే, రాష్ట్ర రెవెన్యూ లోటు గణనీయంగా తగ్గింది అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. 2025- 26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 41, 118.36 కోట్లకు చేరింది. 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 22, 002.50 కోట్లు ఉంది. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రూ. 80,567.47 కోట్ల ద్రవ్య లోటుగా నమోదు అయింది. ఇక, 2026-27బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ. 75,868.09 కోట్లుగా ఉండొచ్చని అంచనా. 2026-27 వార్షిక బ్జడెట్: రూ.3,32,205 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం: రూ.2,56,143 కోట్లు,మూలధన వ్యయం: రూ.53,915 కోట్లు,రెవెన్యూ లోటు: రూ.22,002 కోట్లు,ద్రవ్య లోటు: రూ.75,868 కోట్లుగా చూపారు. ప్రధానంగా రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు, 'వీబీ జీ రామ్ జీ'కి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సర్దుబాటు నిధి రూ.1,500 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు, జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయించారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు, పోలవరం రూ.6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన

రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు కేటాయింపులు పరిశీలిస్తే ...ఎన్టీఆర్ భరోసా - రూ.27,719 కోట్లు,దీపం 2.0 - రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతు - రూ.2,320 కోట్లు, స్త్రీశక్తి - రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ - రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో - రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.9,668 కోట్లు

స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు,ఉపకార వేతనాలు రూ.3,836 కోట్లు ,మగ్ర శిక్ష రూ.2,946 కోట్లుఉన్నత విద్య రూ.2,566 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం- రూ.2,161 కోట్లు ,మనబడి మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి కిరూ.1,232 కోట్లు,పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రకు రూ.654 కోట్లు, యువత, క్రీడలు రూ.438 కోట్లుకేటాయించారు. శాఖల వారిగా బ్జడెట్



కేటాయింపులు పరిశీలిస్తే... వ్యవసాయ అనుబంధ రంగాలు - రూ.13,598 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ - రూ.22,942 కోట్లు, మున్సిపల్ శాఖ - రూ.14,539 కోట్లు

జలవనరుల శాఖ - రూ.18, 224 కోట్లు, పాఠశాల విద్యాశాఖ - రూ.32,308 కోట్లు, ఇంధన శాఖ - రూ.13,934 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖ - రూ.11,118 కోట్లు, కార్మిక శాఖ - రూ.735 కోట్లు, గృహ నిర్మాణ శాఖ - రూ.6357 కోట్లు, రోడ్లు, భవన నిర్మాణాల శాఖ - రూ.9,856 కోట్లు, హోం శాఖ - రూ.9,165కోట్లు కేటాయించారు. ఇక ఇతర కేటాయింపులు పరిశీలిస్తే ..పోలీస్ శాఖకు 3 వేల కొత్త వాహనాలుకొత్త పోలీస్ అకాడమీ కోసం 94 ఎకరాలు,ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు,జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు,స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు,విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ.28,000 కోట్లు,రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు, కేటాయించారు. వరుసగా మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం తన అదృష్టమని అన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా బ్జడెట్ రూపొందించినట్లు తెలిపారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాయలసీమ రైతుల కలలను సాకారం చేసేది బడ్జెట్ అన్నారు. కుటుంబాన్ని నడిపిస్తున్న గృహిణికి భరోసా ఇచ్చేది బడ్జెట్ అని చెప్పుకొచ్చారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలో పరుగులు పెట్టించాలనే సంకల్పం తమది అని స్పష్టం చేశారు. బ్రాండ్ చంద్రబాబు వల్లే స్వర్ణాంధ్ర సాకారమన్నారు ఆర్థిక మంత్రి . గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం చేసుకుంది బాహుబలి ఒప్పందమని తెలిపారు. రైతుల కలలను నెరవేర్చేలా, యువతకు ఉద్యోగవకాశాలు కల్పించేలా, తన బిడ్డలను చక్కగా పెంచాలనే తల్లికి భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందన్నారు. పాలన ఎలా చేయకూడదో అనేది గత ప్రభుత్వ రాష్ట్రానికి చేసిన నష్టాన్ని చూస్తే అర్థమవుతుందని తెలిపారు . గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దేలా 2024లో బడ్జెట్ ప్రవేశపెడితే... స్వర్ణాంధ్ర విజన్-2047కు బాటలు వేస్తూ 2025లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని చెప్పారు. ఆర్థిక విధ్వంసం ఎదుర్కొన్న రాష్ట్రాన్ని సరిదిద్దడానికి రెండేళ్ల సమయం ఎంత మాత్రమూ సరిపోదని మంత్రి చెప్పారు. ఘరాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టంతో పాటు... గత ప్రభుత్వ పాలన కూడా తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు మంత్రి. చాలా సవాళ్లు ఉన్నా రాష్ట్రం చెప్పుకోదగ్గ స్థాయిలో అభివృద్ధి జరిగిందని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఇప్పటి వరకు ఏం సాధించాం... ఇంకా ఏం సాధించాలనే అంశాల ఆధారంగా బ్జడెట్ రూపొందించామని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ బడ్జెట్‌ను తీర్చిదిద్దామన్నారు. కాగితాలకే పరిమితం కాకుండా... క్షేత్ర స్థాయిలో సంక్షేమాన్ని అమలు చేయడమే లక్ష్యంగాబడ్జెట్ రూపొందించామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

## రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే

(మొదటి పేజీ తరువాయి)

మీద కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం ఇంకా వైసీపీ పాలనలో వచ్చిన విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందన్న చంద్రబాబు.. ప్రస్తుత బడ్జెట్ మెరుగైనది అయినప్పటికీ సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. అమరావతి విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ, రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని, రాజధానిని జాతీయ రహదారులకు అనుసంధానిస్తున్నామని చెప్పారు. దీంతో రాకపోకలు పెరిగి ఆదాయం వస్తుందని వివరించారు. రాజధాని అమరావతికి పశ్చిమ బైపాస్ వల్ల యాక్సెస్ పెరిగిందని, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌లతో మరింత యాక్సెస్ మెరుగుపడుతుందని సీఎం పేర్కొన్నారు. 'ఇది అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఉంటుంది. ఇది కేవలం రాజధాని నగర అభివృద్ధి మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకం'. అని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దుతోందని సీఎం తెలిపారు. ఇటీవల క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన చేసి, అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రకటించామని.. ఇది హైదరాబాద్ ఐటీ రివల్యూషన్‌తో పోల్చదగిన మరో విప్లవం అవుతుందని ఆయన అన్నారు. ప్రపంచంలో టాప్-3 క్వాంటం వ్యాలీల్లో అమరావతి ఒకటిగా నిలవాలనేది మన దీర్ఘకాలిక దృష్టి అని చంద్రబాబు తెలిపారు. అదే సమయంలో, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరకని రాయలసీమలో ఇప్పుడు దేశంలోనే ఉత్తమ పండ్లు ముఖ్యంగా దానిమ్మ పండుతున్నాయని, అప్పుడు తెచ్చిన హంద్రీ-నీవా ప్రాజెక్టు ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని చెప్పారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు.. 500 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. వచ్చే 2-3 ఏళ్లలో మరింత మెరుగైన బ్జడెట్ ప్రవేశపెడతామని, రాష్ట్రం పూర్తిగా గాడిలో పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయం, సేవా రంగాల నుంచి ఆదాయం పెరగాలని, ఒంగోలు పాలు, అనంతపురం పండ్లకు మంచి డిమాండ్ ఉందని చంద్రబాబు అన్నారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ లో మరో కేసు నమోదు చేసిన సీఐడీ

**డిపోల నుంచి మద్యం దుకాణాలకు సరఫరా చేసే టెండర్లలో అక్రమాలు**

**రూ. 200 కోట్ల నుంచి రూ. 400 కోట్ల వరకు అక్రమాలు జరిగినట్టు సమాచారం**

**విచారణ బాధ్యతలు సిట్ చీఫ్ రాజశేఖర్ బాబుకు అప్పగింత**

అమరావతి,**ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**






ఏపీ రాజకీయాలను కుదిపేస్తున్న లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో సీఐడీ అధికారులు మరో కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీఎస్బీసీఐ డిపోల నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాలకు సరఫరా చేసే రవాణా టెండర్లలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై తాజా కేసు నమోదయింది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా వ్యవహరించారని కేసు నమోదు చేశారు. రవాణా టెండర్లలో రూ. 200 కోట్ల నుంచి రూ. 400 కోట్ల వరకు అక్రమాలను పాల్పడినట్టు సమాచారం. ఈ కేసు విచారణ బాధ్యతలను సిట్ చీఫ్ ఎస్పీ రాజశేఖర్ బాబుకు అప్పగించారు.మరోవైపు, లిక్కర్ స్కామ్ లో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కేసిరెడ్డి బెయిల్ పిటిషన్ ను ఇటీవల సుప్రీంకోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ కుంభకోణంలో రాజకీయ నాయకులు, అధికారుల ప్రమేయంపై కూడా సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ స్కామ్ లో రూ. 3,500 కోట్లకు పైగా అక్రమ లావాదేవీలు జరిగినట్టు సిట్ అధికారులు అంచనా వేశారు. ఈ కేసును ఈడీ కూడా దర్యాప్తు చేస్తోంది. పలువురు వ్యక్తులకు ఇప్పటికే నోటీసులు జారీ అయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 12 మందిని అరెస్ట్ చేశారు. మరో 9 మంది విదేశాల్లో తలదాచుకున్నట్టు సిట్ అధికారులు తెలిపారు.

## ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు యూఐడీఏఐ కొత్త డిజైన్ ప్రతిపాదన

న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**

దేశవ్యాప్తంగా కోట్లాది మంది గుర్తింపు కార్డుగా మారిన ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు రాబోతున్నాయి. ఆధార్ కార్డు ఫోటోకాపీల ద్వారా జరుగుతున్న మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఈ కీలక మార్పులను ప్రతిపాదించింది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, భౌతిక ఆధార్ కార్డుపై ఇకపై వ్యక్తిగత వివరాలు కనిపించవు. ప్రస్తుతం మనం బ్యాంకు ఖాతా తెరిచేందుకు, సిమ్ కార్డు కొనుగోలు చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఆధార్ కార్డు ఫోటోకాపీలను ఇస్తున్నాం. ఈ కార్డులపై 12 అంకెల ఆధార్ నంబర్‌తో పాటు పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి అత్యంత సున్నితమైన సమాచారం ముద్రించి ఉంటోంది. ఈ ఫోటోకాపీలు నేరగాళ్ల చేతికి చిక్కితే గుర్తింపు చోరీ (ఐడెంటిటీ థెఫ్ట్), ఆర్థిక మోసాలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉందని యూఐడీఏఐ గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు, కొత్తగా జారీ చేయబోయే ఆధార్ కార్డులపై కేవలం కార్డుదారుడి ఫోటో, ఒక ప్రత్యేకమైన ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్ మాత్రమే ప్రదర్శించాలని యూఐడీఏఐ యోచిస్తోంది. ఆధార్ నంబర్, చిరునామా వంటి వివరాలన్నీ ఈ క్యూఆర్ కోడ్‌లో భద్రంగా నిక్షిప్తమై ఉంటాయి. గుర్తింపు ధృవీకరణ అవసరమైనప్పుడు, సంబంధిత సంస్థలు తమ వద్ద ఉన్న అధీకృత యాప్‌ల ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వివరాలను సరిచూసుకుంటాయి. దీనివల్ల కేవైసీ ప్రక్రియ వేగవంతం అవ్వడమే కాకుండా, వ్యక్తిగత సమాచారానికి పూర్తి భద్రత లభిస్తుంది.

## వ్యవసాయంతోనే ఆర్థికరంగం బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు. యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే రంగం లాభదాయకంగా మారాలని మంత్రి చెప్పుకొచ్చారు. అధిక పోషక విలువలు ఉండే పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పిస్తామని చెప్పారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం ఉందని, 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని వెల్లడించారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు. సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు మంత్రి. ప్రభుత్వం రైతులకు వివిధ రూపాల్లో సాయం అందిస్తోందని వివరించారు. 24 గంటల్లో 9 వేల కోట్ల రూపాయలకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లించామన్నారు. 2026-27లో దానిని రూ.6,600 కోట్లకు పెంచామని చెప్పారు. ధాన్యం సేకరణ బకాయిలుగా రూ.1,674 కోట్లు చెల్లించామని తెలిపారు. భూసార పరీక్షల ద్వారా 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు అందజేశామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంతో 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందించామని పేర్కొన్నారు. పెట్టుబడి రాయితీ కింద రూ.310 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. యాంత్రీకరణలో 50 శాతం రాయితీతో రూ.136 కోట్లు కేటాయించామని వివరించారు. 80 శాతం రాయితీతో రూ.90.4 కోట్లతో.. 1,130 డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది రూ.182 కోట్ల రాయితీతో విత్తనాల సరఫరా చేశామని మంత్రి పేర్కొన్నారు.

## క్యాన్సర్ రోగులకు కేంద్రం ఉపశమనం...

**ఇక జిల్లా ఆసుపత్రుల్లో కీమోథెరపీ సేవలు**

**దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు**

**అందుబాటులోకి రానున్న కీమోథెరపీ సేవలు**

**రోగులకు ఉచితంగా అవసరమైన మందుల సరఫరా**

**ప్రయాణ భారం, ఆర్థిక ఇబ్బందులు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం**

**వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి కేంద్రాల ఏర్పాటు**



న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**

క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రాలను నెలకొల్పనుండగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్ణయంతో కీమోథెరపీ వంటి కీలక చికిత్సలు రోగుల నివాస ప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి.

క్యాన్సర్ చికిత్స కోసం రోగులు నెలల తరబడి ఎన్నోసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు కీమోథెరపీ కోసం నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు ప్రయాణించడం శారీరకంగా, ఆర్థికంగా పెనుభారంగా మారుతోంది. ప్రయాణం, బస, ఆహారం, రోజువారీ వేతనం కోల్పోవడం వంటి ఖర్చులు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. కీమోథెరపీ తీసుకునే రోగులు బలహీనంగా ఉండటంతో, వారికి సహాయకులు తోడుగా వెళ్లాల్సి రావడం అదనపు భారం. ఈ ఇబ్బందులను దూరం చేసేందుకే ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఈ డే కేర్ కేంద్రాలను ప్రారంభిస్తోంది.

ఈ కేంద్రాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిసి లోటుపాట్లపై అధ్యయనం చేసింది. క్యాన్సర్ కేసుల సంఖ్య, రోగుల భారం, మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా జిల్లాలను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లాల్లోని వైద్యులు, నర్సులకు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాల్లో 4 నుంచి 6 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కీమోథెరపీ మందుల మోతాదు, దుష్ప్రభావాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల ఎదుర్కోవడం, మందుల భద్రత వంటి అంశాల్లో వారికి శిక్షణనిచ్చారు. ఈ కేంద్రాల ద్వారా అవసరమైన కీమోథెరపీ మందులను ఉచితంగా అందించనున్నారు. క్యాన్సర్ చికిత్సలో మందుల ఖర్చు అధికంగా ఉండే నేపథ్యంలో ఈ నిర్ణయం రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మందుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం సరఫరా వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది.

## బడ్జెట్ అంతా అంకేల గారడీ

(మొదటి పేజీ తరువాయి)

కానీ 1 నుంచి 8 పేజీల వరకూ ప్రభుత్వం తమను తాము పొగడుకోవడానికే, గత ప్రభుత్వాన్ని విమర్శించ డానికే ఉపయోగించిందని అన్నారు బొత్స? ప్రజలు అభివృద్ధి కోసం అధికారం ఇచ్చారని, కానీ బ్జడెట్‌లో మాత్రం అభివృద్ధి కంటే పేర్ల ప్రస్తావనలే ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ పేర్లే పదేపదే ప్రస్తావించారని.. వాళ్ల డబ్బా కొట్టుకున్నారని బొత్స ఆరోపించారు. రైతులకు మద్దతు ధరపై ఎక్కడా స్పష్టత లేదని, సున్నా వడ్డీ రుణాలపై కేటాయింపులు కనిపించడం లేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సున్నా వడ్డీ రుణాలు సమయానికి అందించామని, ఇప్పుడు వాటి ఊసే లేదని అన్నారు. పనికి ఆహార పథకానికి తగిన కేటాయింపులు లేవని కూడా విమర్శించారు. అప్పుల విషయంలో ప్రభుత్వం గణాంకాలతో గారడీ చేస్తోందని ఆరోపించారు బొత్స.. గత వైసీపీ హయాంలో రూ.3 లక్షల 20 వేల కోట్లు మాత్రమే అప్పులు చేశామని మీరే చెప్పారని, ఇప్పుడు రూ.9 లక్షల కోట్లు చేశారని చెప్పడం అబద్ధమని అన్నారు. ఈ 20 నెలల కాలంలో 20 లక్షల ఐడెంటిటీ కార్డులు ఇచ్చామని చెబుతున్నా, ఒక్క కౌలు రైతుకైనా నష్టపరిహారం అందించారా అని ప్రశ్నించారు. ఈ బ్జడెట్ వల్ల సమాజంలోని ఏ వర్గానికీ ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఈ అంశాలన్నింటిపై మండలిలో పోరాడతామని, అధికార పక్షాన్ని నిలదీసి సమాధానాలు రాబడతామని స్పష్టం చేశారు. దేవదేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పినా, ఇప్పుడు అదే విషయంపై అధికార పక్షం డిఫెన్స్‌లో పడిందని బొత్స వ్యాఖ్యానించారు. మొత్తానికి, ఈ బ్జడెట్ అంకెల గారడీతో నిండిపోయిందని, ప్రజలకు ఉపయోగపడే స్పష్టమైన ప్రణాళికలు లేవని బొత్స సత్యనారాయణ విమర్శించారు. వాళ్ల డబ్బా కొట్టుకున్నారని బొత్స ఆరోపించారు. పలువురు వైసీపీ నేతలు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధరపై ఎక్కడా స్పష్టత లేదని, సున్నా వడ్డీ రుణాలపై కేటాయింపులు కనిపించడం లేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సున్నా వడ్డీ రుణాలు సమయానికి అందించామని, ఇప్పుడు వాటి ఊసే లేదని అన్నారు. పనికి ఆహార పథకానికి తగిన కేటాయింపులు లేవని కూడా విమర్శించారు. అప్పుల విషయంలో ప్రభుత్వం గణాంకాలతో గారడీ చేస్తోందని బొత్స ఆరోపించారు. గత వైసీపీ హయాంలో రూ.3 లక్షల 20 వేల కోట్లు మాత్రమే అప్పులు చేశారని మీరే చెప్పారని, ఇప్పుడు రూ.9 లక్షల కోట్లు చేశారని చెప్పడం అబద్ధమని అన్నారు. ఈ 20 నెలల కాలంలో 20 లక్షల ఐడెంటిటీ కార్డులు ఇచ్చామని చెబుతున్నా, ఒక్క కౌలు రైతుకైనా నష్టపరిహారం అందించారా అని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ వల్ల సమాజంలోని ఏ వర్గానికీ ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఈ అంశాలన్నింటిపై మండలిలో పోరాడతామని, అధికార పక్షాన్ని నిలదీసి సమాధానాలు రాబడతామని స్పష్టం చేశారు. దేవదేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పినా, ఇప్పుడు అదే విషయంపై అధికార పక్షం డిఫెన్స్‌లో పడిందని బొత్స వ్యాఖ్యానించారు. మొత్తానికి, ఈ బడ్జెట్ "అంకెల గారడీ"తో నిండిపోయిందని, ప్రజలకు ఉపయోగపడే స్పష్టమైన ప్రణాళికలు లేవని పలువురు వైసిపి నేతలు విమర్శించారు..

## రూ.1,60,504 కోట్ల పనులకు కేంద్ర కేబినేట్ ఆమోదం


అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- త్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అప్‌గ్రేడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

## రేపు రాష్ట్రానికి బిల్‌గేట్స్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రానికి వెళ్లి పాలనలో సాంకేతికత వినియోగాన్ని పరిశీలిస్తారు. రియల్ టైమ్ గవర్నెన్స్ విధానాలు, ఫలితాలను బిల్‌గేట్స్‌కు చంద్రబాబు వివరిస్తారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై కూడా సీఎం ప్రజంటేషన్ ఇస్తారు. మెడ్‌టెక్, డయాగ్నోస్టిక్స్ సేవలు, సంజీవని తదితర ప్రాజెక్టుల వివరాలను ఆయనకు తెలియజేస్తారు. అనంతరం బిల్‌గేట్స్ బృందం అమరావతిలోని ఉండవల్లి గ్రామంలో ఉన్న ఒక వ్యవసాయ కేంద్రానికి వెళ్లనుంది. వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహకారంతో చేపట్టే సాగువిధానాన్ని బృందం పరిశీలిస్తుంది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి




**గుత్తి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్)**గుత్తి పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో ప్రెసిడెంట్ అబూబాకర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రెసిడెంట్ అబూబాకర్ ,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో ,ఆంధ్ర రాష్ట్ర ములో ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ములో,కేంద్ర ప్రభుత్వం లో అనేక మార్లు మంత్రి పదవి ని నిర్వహించారు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఆవడం కూడా ఈయన ప్రత్యేకతల్లో ఈయన కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా.38 సంవత్సరాల చిన్న వయస్సు లో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, విజయ లక్ష్మి, శకుంతల మ్మ,కృష్ణ వేణి, దుర్గమ్మ, దేవదాస్, స్వామిదాస్, గోవిందు, అస్సన్ అహమ్మద్,గోవిందప్ప, వెంకట్, సిద్దయ్య, ఆనంతమ్మ, ఫక్రుద్దీన్, చెన్నారెడ్డి, శామ్యూల్, షైక్షా వలి తదితరులు పాల్గొన్నారు.

# వరి రైతుల సేవలో బేయర్ లర్నింగ్ సెంటర్



**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్):-**
వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికాలను అందిస్తూ రైతులకు అధిక తిరుగుబడులు సాధించేందుకు సహకరిస్తున్న బాయరు ఉత్పత్తులపై శనివారం నంద్యాలలో అవగాహన సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా బాయర్ ప్రతినిధులు క్యాంపెయిన్ యాక్టివేషన్ మేనేజర్ సుబ్బారెడ్డి, కస్టమర్ కనెక్ట్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ డెవలప్మెంట్ మేనేజర్ వీరేంద్ర, మాట్లాడుతూ వరిలో సస్యరక్షణ చర్యలు ఎలా పాటించాలి బేయర్ లర్నింగ్ సెంటర్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. చీడపీడల నివారణకు కౌన్సిల్ ఆక్టివ్ ,బికోట, వయాగో, అసర్బో ,నేటిఓ వంటి ఉత్పత్తులచే మంచి నాణ్యమైన దిగుబడి రైతులందరూ సాధించాలని తెలిపారు. తదుపరి బాయర్ ఉత్పత్తులు వినియోగించిన రైతులు వారి అనుభవాలను పంచుకున్నారు. అయ్యలూరు గ్రామస్తులు, బాయర్ కంపెనీ వారు బాయర్ లర్నింగ్ సెంటర్ స్థాపించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపులో రైతులకు ఉత్పత్తుల వినియోగ విధానం వివరించి సాంకేతిక సలహాలు అందించారు. భవిష్యత్తులో మరిన్ని శిక్ష శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామనీ నిర్వహకులు తెలిపారు.

# పాణ్యం మాజీ ఎమ్మెల్యేని కలిసిన పాణ్యం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం యువరాజు



**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 14, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శనివారం రోజునవైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డిని యువనాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పాణ్యం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వీ.యువరాజు శనివారంఈరోజు నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రామభూపాల్ రెడ్డి ని మరియు యువనాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు జడ్పిటిసి, ఎంపీపీ, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అనుబంధం విభాగాల వివిధ హోదాలో ఉన్నవారు తదితరులు పాల్గొన్నారు

## పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష..

**రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన - వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 14 - (రిపబ్లిక్ న్యూస్) -**



పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. శివం అంటే చైతన్యమని, శివుడి నుంచే యోగ సంప్రదాయం వచ్చిందని తరతరాల విశ్వాసమని ఆయన గుర్తు చేశారు. శివుడు లింగాకారంలో ఉద్భవించిన రోజును శివరాత్రిగా మన పెద్దలు పరిగణించారని తెలిపారు. శివతత్వం అనుసరణీయమ న్నారు. అభిషేకప్రియుడైన శివుడు ఆది దేవుడని, కోరిన వరాలిచ్చే బోళాశంకరుడన్నారు. అన్నమయ్య జిల్లావ్యాప్తంగా భక్తుల హర హర మహాదేవ ఘోషలతో ఆలయాలని మారుమ్రోగాలని ఆయన ఆకాంక్షించారు. శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రవత్తులుతో నిర్వహిస్తున్న భక్తులుకు, ప్రజలకు భోళా శంకరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలకు సుఖ సంతోషాలను, భోగ భోగ్యాలను, శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తూన్నానని గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# మైనార్టీల సంక్షేమానికి రూ.6090కోట్ల భారీ బడ్జెట్

## మైనారిటీ ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం

**గత ఏడాది బడ్జెట్ కంటే రూ. 656 కోట్లు అదనం**

**సబ్ ప్లాన్ అమలు ద్వారా మైనారిటీ ల అభ్యున్నతికి మరింత కృషి**

**2026-2027వార్షిక బడ్జెట్ పై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు**

**సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్ కు కృతజ్ఞతలు**




**అమరావతి ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్రప్రదేశ్ 2026-2027 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీ ల సంక్షేమానికి రూ. 6090 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలోని మైనారిటీ ల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించడమే ఇందుకు నిదర్శనమని శనివారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీ ల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన బడ్జెట్ మొత్తాన్ని ప్రకటించడం జరిగిందన్నారు.

**అదనంగా రూ. 656 కోట్లు**
మైనారిటీ ల అభివృద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కంకణబద్ధంగా కృషి చేస్తున్నదని, 2025-2026 బడ్జెట్లో రూ. 5434 కోట్లు కేటాయించగా, 2026-2027 బడ్జెట్లో అదనంగా రూ. 656 కోట్లు కేటాయించి మొత్తం రూ. 6090 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. మైనారిటీ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనారిటీ లు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్ కు రూ. 3133 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.

**మైనారిటీ ల సంక్షేమానికి ప్రాధాన్యత**
ప్రస్తుత బడ్జెట్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం క్రింద రూ.300 కోట్లు, ముస్లిం మైనారిటీ ల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా కు రూ.183.98 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ ల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా కు రూ. 21.20 కోట్లు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల భవన నిర్మాణాలకు రూ. 20 కోట్లు, విజయవాడ ఎంబర్కేషన్ పాయింట్ నుండి హజ్ కి వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించుటకు మరియు ఇతరత్రా హజ్ యాత్ర నిర్వహణ ఖర్చుల కోసం హజ్ కమిటీ కి రూ. 6.97 కోట్లు, మైనారిటీలకు వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ కల్పించుటకు సీ. ఈ. డి. యం. కు రూ. 3.97 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ. 7.83 కోట్లు, ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి రూ. 2.85 కోట్లు, ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనాలు చెల్లించుటకు రూ. 90 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు.

**సబ్ ప్లాన్ ద్వారా మరింత లబ్ధి**
మైనారిటీ సబ్ ప్లాన్ అమలు క్రింద ఇతర శాఖల ద్వారా మైనారిటీ లకు మరింత మేలు చేకూరుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రూ. 638.40 కోట్లు, ఉద్యాన శాఖ ద్వారా రూ. 57.33 కోట్లు, మత్స్యశాఖ ద్వారా రూ. 39.60 కోట్లు, ఎనర్జీ శాఖ ద్వారా రూ. 1129.21 కోట్లు, పాఠశాల విద్యాశాఖ ద్వారా రూ.631 కోట్లు, పౌరసరఫరాల శాఖ ద్వారా రూ. 294.27 కోట్లు, గృహ నిర్మాణ శాఖ ద్వారా బలహీనవర్గాల గృహ నిర్మాణం కోసం రూ. 352.87 కోట్లు, పరిశ్రమల శాఖ ద్వారా రూ. 2.64 కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూ. 1.76 కోట్లు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లు, సీనియర్ సిటిజన్లకు రూ. 5.19 కోట్లు లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు.మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ.3133కోట్లు, మైనారిటీ సంక్షేమం కు రూ. 2957కోట్లు, మొత్తం రూ.6090కోట్లు బడ్జెట్ తో 2026-2027 వార్షిక ప్రణాళిక అమలు చేయబోతున్నామని అన్నారు.రాష్ట్రంలోని మైనారిటీ ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయడంపై మైనారిటీ వర్గాల ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు మైనార్టీ వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## పాములపాడులో ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి

# దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు,

**పాములపాడు ఫిబ్రవరి 14 రిపబ్లిక్ న్యూస్:-**
ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రానికి దళిత తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య105వ జయంతిని పాములపాడులోని, సిపిఎం పార్టీ కార్యాలయంలో, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కలబండి.అంకన్న ఆధ్వర్యంలో డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.స్వామన్న, సిఐటియు మండల కార్యదర్శి మేకల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, తదితర సంఘాల నాయకులు కలిసి సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరీ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు



కలబండి.అంకన్న, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి-డి.స్వామన్న, సిఐటియు మండల కార్యదర్శి మేకల.రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, తదితర నాయకులు మాట్లాడుతూ దేశంలో దళిత తొలి ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఎన్నో రాజకీయ పదవులు చేపట్టి అనుభవించినప్పటికీ నిస్వార్ధంగా, నిజాయితీగా, నిరాడంబరంగా జీవించారన్నారు. అంతే కాకుండా ఏఐసీసీ జాతీయ ఉపాధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా కర్నూలు జిల్లాలోని, పెద్దపాడు గ్రామంలో విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలి, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.రామకృష్ణుడు, ఆటో కార్మిక సంఘం నాయకులు నాగేశ్వరుడు, మల్లికార్జున, బీసీ సంఘం నాయకులు-జి.సాయికృష్ణ సోషల్ మీడియా ప్రతినిధులు గోవింద దక్క.శ్రీకాంత్, ఎస్.షర్ఫుద్దీన్ అలి, తదితరులు పాల్గొన్నారు

## కూటమి సర్కారు ప్రవేశపెట్టిన బడ్జెట్ జిల్లాకు

# ఏమాత్రం సరిపోదు -కూటమి ప్రభుత్వం మొండివైఖరి

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్**

**కల్లూరు ప్రతినిధి, ఫిబ్రవరి 14, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కల్లూరు మండలంపెద్దటేకూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు మాట్లాడుతూ

మూడోసారి బడ్జెట్లో కూడా జిల్లాకుమొండి చేయి చూపించిన కూటమి ప్రభుత్వం 2026--2027 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ ను ఏపీ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, సామాజిక న్యాయానికి తోడ్పడే విధంగా లేదు మాటలలో వికాసిత ఆంధ్రప్రదేశ్ అని గొప్పగా చెప్పడం మాత్రమే చేతలలో మాత్రం జీరో లా ఉంది



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ముఖ్యంగా కౌలు రైతులను విస్మరించి ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కౌలు రైతులకు చాలా అన్యాయం చేసింది దగా చేసింది ఈ కూటమి ప్రభుత్వం అదేవిధంగా సూపర్ సిక్స్ లో భాగంగా మహిళకు నెలకు 1500, అదేవిధంగా నిరుద్యోగ భృతి గురించి బడ్జెట్లో అసలు పట్టించుకునే లేదు. బడ్జెట్లో వ్యవసాయానికి 4% రైతులకు రైతాంగానికి చాలా అన్యాయం చేసింది అదేవిధంగా ధరల స్థిరీకరణ కోసం మూడు వేల కోట్ల అవసరం కాగా 500 కోట్లు మాత్రమే కేటాయించడం ఈ కూటం మీ ప్రభుత్వానికి వ్యవసాయం పట్ల చిత్తశుద్ధి లేదని విషయాన్ని తెలియజేస్తుంది. జిల్లాకు సంబంధించి నేటి సాగునీటి ప్రాజెక్టుల గురించి కూటమి ప్రభుత్వానికి సంబంధించినటువంటి జిల్లాకి ఎంపీ మరియు ఎమ్మెల్యేలు నోరు మెదపకపోవడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చగా కూటమి ప్రభుత్వం పై రైతాంగ పోరాటాల ద్వారా ప్రజలను చైతన్యపరిచి ఒత్తిడి తెస్తామని చెప్పి హెచ్చరించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు కే పుల్లన్న, బోయ సుంకులు,మల్లి తదితర రైతులు పాల్గొన్నారు

# శ్రీ బుగ్గ రామేశ్వరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు

## టిడిపి మండల కన్వీనర్ నాగిరెడ్డి ఓర్వకల్ ఎస్సై





**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 14, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండలము, కాల్వబుగ్గ గ్రామము లో ఉన్న శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానము నందు, ఓర్వకల్ మండల టిడిపి కన్వీనర్ నాగిరెడ్డి మరియు ఎస్సై సునీల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు మహాశివరాత్రికి సందర్భంగా వచ్చే భక్తులందరినీ చల్లగా చూడాలని కాల్వబుగ్గ శ్రీ రామేశ్వర స్వామిని భక్తులు అందరినీ ఆశీర్వదించాలని కోరుకుంటూ ఈనెల 14 నుండి 19 వరకు జరుగు మహా శివరత్రి ఉత్సవాల ఏర్పాట్లను శనివారంరోజు ఓర్వకల్లు మండల కన్వీనర్ నాగిరెడ్డి ఓర్వకల్ ఎస్సై సునీల్ కుమార్ కోనేరును రథోత్సవమునుఆలయ పరిసర ప్రాంతాలన్నియు పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు టిడిపి మండల కన్వీనర్ నాగిరెడ్డి, ఎస్సై సునీల్ కుమార్, కమిటీ మరియు ఆలయ జూా లకు భద్రత ఏర్పాట్ల గురించి సూచనలు ఇచ్చి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరపాలని సూచించినారు వచ్చే ప్రతి భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు వచ్చే ప్రతి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలను జరుపుకోవాలని అలాగే వచ్చే ప్రతి భక్తులు అధికారులకు సహకరించాలని వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము బుగ్గ రామేశ్వర స్వామి దీవెనలు ప్రతి భక్తులపై ఎల్లవేళలా ఆశీర్వాదం ఉండాలని ఆ దేవున్నిమనస్ఫూర్తిగాకోరుకుంటున్నాము

# నేటి తరం స్ఫూర్తిప్రదాత దామోదరం సంజీవయ్య..

## పోలీస్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు..



**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 14 - (రిపబ్లిక్ న్యూస్) -**
తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, నిరాడంబరతకు మారుపేరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ద్వితీయ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య 105వ జయంతి ని పురస్కరించుకొని శనివారం రాయచోటిలోని పోలీస్ కార్యాలయంలో ఆయన పేరిట వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (అడ్మిన్) శ్రీ వి.జె. రామకృష్ణ మరియు సిబ్బంది ఏకమై సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని సహా పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (అడ్మిన్) రామకృష్ణ మాట్లాడుతూ సమాజం కోసం అంకిత భావంతో పనిచేసిన ఇలాంటి మహనీయుల జయంతి వేడుకలను జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. కేవలం 38 ఏళ్లకే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన ఘనత సంజీవయ్యదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా సేవలు అందించి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. 1938లో ఎస్ ఎస్ ఎల్ సి లో కర్నూలు జిల్లాలోనే ప్రథముడిగా నిలిచిన ఆయన, నేటి విద్యార్థులకు, యువతకు గొప్ప రోల్ మోడల్ అని సంయుక్త మద్రాసు రాష్ట్రంలోనూ, కేంద్ర ప్రభుత్వంలోనూ మంత్రిగా పనిచేసి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఈ వేడుకల్లో రిజర్వ్ ఇన్స్ పెక్టర్ కె.సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ఐలు ఎ. శ్రీనివాస్, జి. రవి తదితర పోలీసులు పాల్గొన్నారు..

# రాష్ట్ర బడ్జెట్ లో రాష్ట్రానికి ఒరిగిందేమీ..!

## బడ్జెట్ లో నూతన జిల్లా కేంద్రానికి కేటాయింపేది..నిస్సార్ అహమ్మద్



**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 14 - (రిపబ్లిక్ న్యూస్) -**
రాష్ట్ర బడ్జెట్ లో నూతన జిల్లా కేంద్రమైన మదనపల్లె కు ఏం కేటాయించారని నూతన అన్నమయ్య జిల్లా అభివృద్ధికి కేటాయించిన నిధులే వంటూ మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రశ్నించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ తప్ప రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని అందులో ముఖ్యంగా నూతన జిల్లా కేంద్రాలకు ఏమి కేటాయించారని మీడియా సమావేశంలో మాట్లాడారు. మీడియాకు ఓ ప్రకటనను విడుదల చేశారు. విమర్శనస్త్రాలు సంధించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప సంక్షేమాన్ని, అభివృద్ధిని పూర్తి విస్మరించడం జరిగిందని ఆరోపించారు. ఈ బడ్జెట్ లో అన్నమయ్య జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. రూ. 3,32,205 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ సగం ద్రవ్య లోటుతో ఉందని ఇందులో అప్పులు, ప్రజల పైన భారాలు వడ్డించడం తప్ప ఇంకేమీ లేదని అన్నారు. రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చే విధంగా లేదని అన్నారు. నూతనంగా మదనపల్లె కేంద్రంగా ఏర్పాటు చేసిన అన్నమయ్య జిల్లాకు రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపు చేసింది శూన్యమన్నారు. ముఖ్యంగా ఉక్కు పరిశ్రమ, కడప - బెంగళూరు రైల్వే లైను ఊసే లేదన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు కేటాయింపులు అంతంత మాత్రమేనని, కేటాయింపు చేసిన నిధులు కేవలం మెయింటెనెన్స్, ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతాయన్నారు. హంద్రీనీవా పూర్తి ఎప్పుడవుతుందో స్పష్టం చేయలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మదనపల్లె మెడికల్ కాలేజీ ఊసే లేదని, మదనపల్లె జిల్లా కేంద్రం ట్రాఫిక్ సమస్య పరిష్కారం, సంబంధిత శాఖల కార్యాలయాల నిర్మాణాన్ని ఎంత మేర నిధులు కేటాయించారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. టమోటా రైతాంగానికి అనువుగా ఏర్పాటు చేస్తామన్న టమోటా హబ్ ఏమైందని, ఎంత మేర నిధులు కేటాయించారని ప్రశ్నించారు. కేవలం అంకెల గారడీ తప్ప మదనపల్లె అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేటాయించిన నిధులు ఏమీ లేవన్నారు..

# మోసపూరిత బడ్జెట్..

## మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం..

### -గడికోట శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- కూటమి ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను వెల్లడించారు. ఈ రెండేళ్లలో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన విధంగానే మరో సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆదాయం రూ. 1,37,000 కోట్లు వస్తుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. వాస్తవానికి రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక వనరులు, రెవిన్యూ అంచనా ప్రకారం రూ. 97 వేల కోర్టు మాత్రమే ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. 40-50 వేల కోట్లు ఎక్కువగా రాబడి వస్తుందని చెబుతూ రాష్ట్ర ప్రజలను మరో సారి మోసం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. బడ్జెట్ ను పూర్తిగా పరిశీలిస్తే ప్రభుత్వ డొల్లతనం ప్రతి ఒక్కరికి అర్థమవుతుందన్నారు. సీనియర్ నాయకుడని చెప్పుకుంటూ గతంలో పాలన చేసిన చంద్రబాబు, ఇప్పుడు జరిగిన రెండేళ్ల పాలనంతా మోసపూరితంగానే కనిపిస్తోందని శ్రీకాంత్ రెడ్డి తెల్చేశారు. రెండేళ్ల పాలనలో ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇచ్చిన పాపాన పోలేదని ఆయన గుర్తు చేశారు. ఒక వైపు విద్యార్థులను, రైతులను పూర్తిగా వంచించారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన పాలన మాదిరిగానే రాబోవు మూడేళ్ళ పాలనంతా మోసపూరితంగానే ఉంటుందన్న విషయం ఈ బడ్జెట్ ను చూస్తే కళ్ళకు కట్టినట్టు అర్థమవుతుందన్నారు. ఇంకో వైపు రాయచోటికి జిల్లా కేంద్రం లేకుండా చేయడంతో పాటు, ఇంతవరకు ఈ ప్రభుత్వం లో అభివృద్ధి పనులు కూడా జరగకపోవడం బాధాకరమన్నారు. దీంతో పాటు అన్నమయ్య జిల్లాకు, రాయచోటికి కొత్తగా ఈ బడ్జెట్లో కేటాయింపులు ఏమి జరగలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన జల్ జీవన్ మిషన్ పనులు గత ప్రభుత్వంలోనే కేటాయించడం జరిగిందన్నారు. నూతన కార్యాలయాలకు కూడా గత ప్రభుత్వ హయాంలోనే నిధులు మంజూరై పనులు కూడా ప్రారంభమయ్యా యన్నారు. అయితే జిల్లా కేంద్రంలో లేకుండా మోసం చేసారన్నారు. ఈ బడ్జెట్ లో రాయచోటికి ఎటువంటి నిధులు కేటాయింపులు జరగకపోవడం బాధాకరమన్నారు. రైల్వే లైను, విద్య, పారిశ్రామిక రంగానికి నిధులు కేటాయించలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇరిగేషన్ పనులే ఇప్పటికీ జరుగుతున్నాయని గడికోట శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేశారు..

# శివనామ స్మరణతో ఇరుముడిని మోస్తూ పాదయాత్రన బయలుదేరిన తంబళ్లపల్లి శాసనసభ్యులు ..

## మల్లికార్జున స్వామి వారికి మొక్కు చెల్లించిన - పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా బ్యూరో,**
**ఫిబ్రవరి 14 - (రిపబ్లిక్ న్యూస్) -**
40 రోజుల పాటు నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో ఉపవాస కఠోర దీక్షతో శివమాల లో ఉన్న తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి శనివారం తంబళ్లపల్లి లోని ఆయన స్వగృహంలో దీక్ష విరమణకు గురుస్వాముల స్వహస్తాలతో ఇతర మాలధారులైన స్వాములు ఆముదాల మధుసూదన్ రెడ్డి, సురేంద్ర, చింటూ లతో కలిసి ఇరుముడి కట్టుకొని సుమారు ఎనిమిది కిలోమీటర్లు శివనామ స్మరణ చేస్తూ కాలి నడకన ఎక్కి సాధు కొండలపై కొలువైన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ఆయనకు మొక్కు చెల్లించేందుకు వెళ్లారు. మండుటెండని సైతం లెక్కచేయకుండా భగభగ మండుతున్న నిప్పుల కొలిమిలో స్వామి పై ఉన్న అపారమైన నమ్మకంతో దీక్ష విరమించేందుకు నడిచి వెళ్లడం శోచనీయం. శ్రీ మల్లికార్జున స్వామి వారి చెంతకు ఇరుముడి తో చేరి స్వామి వారిని దర్శించుకొని స్వామివారికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కు చెల్లించారు. తొలుత పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి స్వగృహం వద్ద మల్లయ్య దారులు వారి వంశస్తుల విన్యాసాలను ప్రదర్శించారు. పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, కవితమ్మ దంపతులు మరియు అనుచరులు వీక్షించారు. పలువురు వైసీపీ శ్రేణులు మల్లయ్య దారుల ఆటలను వీక్షిస్తూ కనుమరుగవుతున్న ప్రాచీన కళలను అంతమవ్వ కుండా చూడాలన్న సంకల్పంతో మల్లయ్య దారులకు సొంత డబ్బులను నెల నెల వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున అందిస్తూ వాళ్లను అన్ని విధాలుగా ఆదుకుంటూ మళ్లీ ప్రజల మధ్యకు వాళ్లను తీసుకొచ్చేందుకు ఎంతో శ్రమిస్తూ మల్లయ్య కొండ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ ఎంతో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత గా పేరు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి అని కొనియాడారు. దర్శనానంతరం ఆలయం వెలుపల జరుగుతున్న పలు అభివృద్ధి పనులను స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు. శివరాత్రి పర్వదినాన దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిత్యం తాగునీరు, షెడ్లు, అన్నదాన కార్యక్రమాల ఏర్పాటు దగ్గరుండి చూసుకోవాలని వైసీపీ శ్రేణులకు ఆదేశించారు. అనంతరం ఆలయం కొండ కింద భాగాన అన్నదాన సముదాయాన్ని సందర్శించారు. ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది తరలి వస్తారని ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని వాళ్ల పర్యవేక్షణ కొరకు వైసీపీ వాలంటరీ సైనికులు సహకారం అందిస్తారని అన్నదాన ట్రస్ట్ చైర్మన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ద్వారకానాథ్ రెడ్డి వెంట ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ దండాల (వలసపల్లి) రవిచంద్రారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు దేవి రెడ్డి పద్మజా రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, యువ నాయకులు కిషోర్ రెడ్డి, నక్క మహేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు..

## ఎందరికో ఆదర్శం దామోదరం సంజీవయ్య.. మండల విద్యాధికారి



**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 14 - (రిపబ్లిక్ న్యూస్) -**
తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని బి.కొత్తకోట నగర పంచాయతీ కేంద్రమైన స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దళితుల ఆరాధ్య దైవం దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకొని మండల విద్యాశాఖధికారి రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల కలయికలో దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను స్పందించుకుంటూ ఘన నివాళులర్పించారు. నేటి విద్యార్థులంతా దామోదరం సంజీవయ్య ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యాశాఖ అధికారి కోరారు. విద్యార్థిని విద్యార్థులు ఆయన బాటలో నడవాలని ఆయనను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య పై విద్యార్థులకు వివరిస్తూ ఆయన 1921 ఫిబ్రవరి 14 కర్నూలు ప్రాంతంలోని పెదపాడు అనే మారుమూల గ్రామంలో దళిత కుటుంబమైన మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించాడని ఐదు మంది సంతానంలో చివరివాడు సంజీవయ్యనని ఆయన పుట్టిన మూడు రోజులకే తన తండ్రి మునెయ్య చనిపోవడంతో వాళ్ల సంరక్షణను మేనమామ బాగోగులను చూసుకున్నాడు. వాళ్ల మేనమామ గ్రామమైన ప్యాలకుర్తి కి తీసుకెళ్లిపోయాడు. అక్కడ సంజీవయ్య పశువులను కాసేవాడు. మూడు సంవత్సరాల తరువాత తిరిగి పెద్దపాడు చేరుకున్నారు. సంజీవయ్య అన్న చిన్నయ్య కుటుంబ పోషణ బాధ్యతలు స్వీకరించి సంజీవయ్యను బడికి పంపించాడు. పెద్దపాడులో 4వ తరగతి వరకు చదివి ఆ తరువాత కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో చేరాడు. 1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో చేరి 1938లో (ఎస్.ఎస్.ఎల్.సీ) జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యాడు. భారతదేశ చరిత్రలో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో దళిత వర్గాలకు చెందిన మొదటి ముఖ్యమంత్రిగా స్వర్గీయ దామోదరం సంజీవయ్య 1960 సంవత్సరంలో పదవి బాధ్యతలు చేపట్టారని అతి చిన్న వయసులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వారిలో ఒకరిగా ఉన్నారని దళిత వర్గాలకు చెందిన ఈయన కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారని సమ సమాజ స్థాపన, శ్రీ శిశు సంక్షేమం, దళిత వర్గాల అభ్యున్నతి, కార్మిక హక్కుల రక్షణ కొరకు ఈయన అనేక చర్యల్లో పూనుకున్నారని దామోదరం సంజీవయ్య జీవితం ప్రజలందరికీ ఆదర్శం కావాలని ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఆర్. రెడ్డి శేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది ఉబేదుల్లా, నరసింహులు, ఆదినారాయణ, రమేష్ పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన కూటమి బడ్జెట్

**చంద్రశేఖర్ యాదవ్**

**ప్రభుత్వ విద్యారంగంపై కూటమి కన్నెర్ర**

**మంత్రి లోకేష్ తమ శాఖకి బడ్జెట్ సాధించడంలో విఫలం**

**విద్యారంగంని నిర్వీర్యం చేసే బడ్జెట్**

**ఫీజుల పథకంలో కోత బకాయిల ఎగవేత**

**సంక్షోభ కేంద్రాలుగా మారుతున్న సంక్షేమ హాస్టళ్ళు**

**అటకెక్కిన నాడు నేడు**

**తల్లికి వందనం ఎగనామం లబ్దిదారుల కుదింపు**

**దిగజారిన యూనివర్సిటీల ప్రమాణాలు**



**అనంతపురం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యపై చేసిన కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని విద్యారంగానికి కేవలం 9.5 శాతం మాత్రమే బడ్జెట్లో నిధుల కేటాయింపులు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ముఖ్యంగా ఫీజుల పథకంలో చేసిన కేటాయింపులు విద్యార్థులకి తీవ్ర అన్యాయం చేసిందని వైస్సార్సీపీ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.

**విద్యార్థుల్ని కూటమి సర్కారు తీవ్రంగా వంచించింది**

ఈ సందర్భంగా చంద్రశేఖర యాదవ్ మాట్లాడుతూ విద్యారంగాన్ని విస్మరించిన కూటమి బడ్జెట్ అని చంద్రశేఖర్ యాదవ్ పేర్కొన్నారు. గత బకాయిల గురించి ఎలాంటి స్పష్టత ఈ కూటమి ప్రభుత్వం ఇవ్వలేదని గత బకాయిలని ఈ విద్యా సంవత్సరంతో కలుపుకుంటే 8 వేల 900 కోట్ల రూపాయలు ఉన్నాయని సూచించారు. బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం కేవలం 3 వేల 836 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసిందన్నారు. మూడు రోజుల క్రితం బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ ద్వారా 1200 కోట్లు విడుదల చేస్తున్నట్లు లోకేష్ చేసిన ట్వీట్ కేవలం ఒక ప్రకటనగా మాత్రమే మిగిలిందని, బకాయిలు ఇవ్వకుండా పూర్తి నిధుల కేటాయింపులు విద్యపై చేయకుండా విద్యార్థుల్ని కూటమి సర్కారు తీవ్రంగా వంచించిందన్నారు.

**గురుకులాలకు 300 కోట్లు ఏమాత్రం సరిపోవు**

ఉన్నత విద్యపై చేసిన కేటాయింపులు కేవలం రెండువేల 566 కోట్ల రూపాయలు మాత్రమేనని విశ్వ విద్యాలయాలు, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి ఇవి ఏమాత్రం సరిపోవని తెలియజేసారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక విశ్వ విద్యాలయాల పాలక మండళ్ళ సమావేశాలు ఒక్కసారి కూడా జరుపకుండా యూనివర్సిటీలని నీరుగార్చే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహారిస్తుందని అందులో బడ్జెట్ కేటాయింపుల్లోనూ అన్యాయం చేసిందన్నారు. తల్లికి వందనం గత సంవత్సరం ఇవ్వాల్సినవి పూర్తి స్థాయిలో లబ్ది దారులకి ఇంకా నేటికీ అందివ్వలేదని 80 లక్షల మందికి ఇవ్వాల్సి ఉండగా ఇప్పుడు బడ్జెట్ లో కూడా 67 లక్షల మందికే ఇస్తున్నట్లు అవాస్తవ గణాంకాలని కూటమి ప్రభుత్వం పేర్కొన్నదన్నారు. అందుకు బడ్జెట్ లో కేవలం 9 వేల 668 కోట్ల రూపాయలు కేటాయించి లబ్ది దారుల్ని కుదించివేసిందని సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలకు చేసిన మూడు వందల కోట్ల రూపాయల కేటాయింపులు విద్యార్థుల సంక్షేమానికి ఏమాత్రం సరిపోవని హాస్టల్లలో విద్యార్థులు పౌష్టికాహారం అందక భోజనం చేయలేక పోతున్నారంటు తెలియజేసారు. వైద్య సదుపాయాలు, కనీసం వసతులు లేని కారణంగా కలుషితమైన వాతావరణం వల్ల అనారోగ్యానికి గురై ఆసుపతుల పాలవుతున్నా కూడా ప్రభుత్వం స్పందించడం లేకపోగా చేసిన కేటాయింపులు విద్యార్థుల సంక్షేమానికి సరిపోవని సాధారణ విద్యకి చేసిన 34 వేల 825 కోట్ల రూపాయలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దోహదపడవని గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో నాడు, నేడుతో 32 వేల పాఠశాలల అభివృద్ధికి విశేషమైన కృషి జరిగిందని కూటమి సర్కారు బడ్జెట్ దీన్ని పక్కన పెట్టి ఆంగ్ల మాద్యమం అటకెక్కించ్చి,బాత్ రూమ్, మరుగుదొడ్ల నిర్వహణ, బైజుస్ కంటెంట్ పాఠాలని గాలికొదిలేసిందని అన్నారు.

# ఆర్డిటి సంస్థను ఐక్య పోరాటం చేసి కాపాడుకుందాం

## ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను పునర్దరించాలి -సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు






**అనంతపురం క్లాక్ టవర్, ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్):** ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించాలని, ఆర్డిటిని కాపాడుకుందాం సిపిఐ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ప్రెస్ క్లబ్ నందు సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి, సిపిఎం, సిపిఐ, ఎంఎల్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్, ఎస్సీ ఎస్టీ సంఘాలు, విద్యార్థి యువజన కార్మిక మహిళ సంఘాలు పాల్గొన్నారు.

**ఆసుపత్రులు కూడా మూసివేసే పరిస్థితి ఏర్పడింది**

ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోనూ, ముఖ్యంగా అనంతపురం జిల్లాలోనూ ప్రజలకు సేవ చేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాలో ఉన్నటువంటి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు అఖిలపక్ష పార్టీల నాయకులు అందరూ ముక్తకంఠంతో ఒకే నినాదంతో ఆర్డీటీ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుసార్లు వినిపించిన, ఇప్పటివరకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు సంబంధించిన అకౌంట్ రెన్యువల్ చేయలేదని పేర్కొన్నారు. దానివల్ల విదేశాల నుంచి వచ్చే నిధులు ఆర్డిటి సంస్థకు రావడంలేదని తెలిపారు. ఆర్డిటి సంస్థకున్న సొంత స్థలాలను అమ్ముకుంటూ ఆసుపత్రులు కూడా మూసివేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే ఆర్డిటి సంస్థలో పనిచేస్తున్న కార్మికులను తొలగించారని తెలిపారు.. ఆర్డిటి సంస్థ వల్ల ఈ జిల్లాలో ఎంతోమంది పేద ప్రజలు ఇల్లు నిర్మాణం చేశారన్నారు వాటితో పాటు పేద మధ్యతరగతి విద్యార్థులలో ఉన్నటువంటి ప్రతిభను వెలికితీసి, క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వారిని తీసుకెళ్లినటువంటి ఘనత ఆర్డిటి సంస్థకు దక్కుతుందన్నారు. జిల్లాలో పేదలకు ఆర్డిటి సంస్థ వైద్యం అందిస్తుందని పేర్కొన్నారు.. కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు సంబంధించిన ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోవడం వల్ల విదేశాల నుంచి వచ్చేటువంటి నిధులు రావడం లేదన్నారు. త్వరలో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని తీర్మానించడం జరిగిందన్నారు వాటితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రులను కలసి వినతి పత్రాలు ఇవ్వాలని తీర్మానించిందన్నారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యూవల్ చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అఖిలపక్ష పార్టీల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సుధాకర్ యాదవ్, మతవల్లి సంఘం రాష్ట్ర అధ్యక్షులు షకీల్ షఫీ, ఇన్సాఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాఫర్, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సాకే హరి, సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ కిష్ట, సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ వేమన, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు మల్లికార్జున, రాజారెడ్డి, వి కే మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ వికె రంగారెడ్డి, మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు షేక్ , సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్య రమణయ్య, రాజేష్, సంతోష్, కుల్లాయిస్వామి, పార్వతీ, ప్రసాద్ ,వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షులు సోమశేఖర్, సిఐటియుసి జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిరి పరమేష్, ఎన్ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్, ఏఐఎస్ బి రాష్ట్ర కార్యదర్శి పృద్వి, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర, ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి భీమేష్, అనంత హక్కుల వేదిక రాహుల్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, సిపిఐ నాయకులు అల్లిపీరా, ఎల్లుట్ల నారాయణస్వామి, సుందర్ రాజు, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు

## 9 మంది పేకాటరాయుళ్లపై కేసు నమోదు



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 రిపబ్లిక్ న్యూస్**

పేకాట ఆడుతున్న 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు... చౌడేపల్లి మండలం బోయకొండ గ్రామంలో జగదీష్'కు చెందిన బిల్డింగ్'లో రెండవ అంతస్తులో ఉన్న సింగిల్ రూములో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది జూదరులను అదుపులోకి తీసుకొని వారి నుండి నగదు రూ 1,78,200లు తొమ్మిది సెల్ ఫోన్'లు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మదనపల్లి, బెంగళూరు, ముల్బాగల్ ప్రాంతాలకు చెందినవారుగా వారిని గుర్తించామన్నారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కాటసాని కుటుంబ సభ్యులు





**కల్లూరు ప్రతినిధి, ఫిబ్రవరి 14, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

శనివారంఈరోజు నంద్యాల జిల్లాలోని బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమమహేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,దర్శించుకున్న అనంతరం తెలంగాణకు చెందిన నగేష్ ఉమమహేశ్వరస్వామి వారికి వెండి కవచం ను వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అధికారులకు అందచేశారు వచ్చే ప్రతి భక్తులకు ఇబ్బంది కలవకుండా జాగ్రత్త తీసుకోవాలని దేవాలయంకు సంబంధించిన అధికారులను కోరారు

## మహనీయుడు దామోదరం సంజీవయ్య



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 రిపబ్లిక్ న్యూస్**

రాష్ట్రంలో ప్రజా రంజక పాలనను అందించి దామోదరం సంజీవయ్య మహనీయుడు అయ్యాడని పలువురు కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి అయినటువంటి దామోదరం సంజీవయ్య జయంతి పురస్కరించుకొని స్థానిక ఎస్సీ బాలురు బాలికల వసతి గృహాల్లో వార్డన్లు దీప సురేష్ ల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దళిత కుటుంబంలో పుట్టి అత్యున్నత శిఖరాలు అధిరోహించిన దామోదరం సంజీవయ్య నేటి సమాజానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు రాష్ట్రంలో ఆయన తీసుకున్న చర్యలపై విద్యార్థులకు వివరించారు. చిన్నతనం నుంచి దామోదరం సంజీవయ్య ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు అనంతరం పిల్లలకు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన వ్యవస్థాపక అధ్యక్షుడు బ్యాంకు రెడ్డప్ప,సిఐటియు మండల కార్యదర్శి డాక్టర్ చంద్ర, బహుజన సేవా సమితి నాయకులు కృష్ణమూర్తి, బస్టాండ్ శేఖర, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబాటు

## రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ రాష్ట్ర రూపురేఖలు మార్చుతుంది: ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

## ఏపీకి మెగా బడ్జెట్ - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హర్షం



**అనంతపురం సంక్షేమం, ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్):** స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా నేడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ గారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో దూసుకుపోయేలా బడ్జెట్లో కేటాయింపులు ఉన్నాయన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3,32,205 కోట్ల బడ్జెట్ ఏపీ ముఖ చిత్రాన్ని మార్చనుందని బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

**సీమ గ్లోబల్ హార్టీకల్చర్ హబ్ - రూ.30 వేల కోట్లు**

ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ.. 2026-27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ప్రధాన కార్యక్రమాల గురించి వివరించారు. వీటిలో ప్రధానంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకునేలా బడ్జెట్ కొత్త కార్యక్రమాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వివిధ రంగాల అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కేటాయింపులు ఉన్నాయన్నారు. రాయలసీమ గ్లోబల్ హార్టీకల్చర్ హబ్ రూ.30 వేల కోట్లు, 3 సిటీ ఎకనమిక్ రీజియన్లు-విశాఖ, అమరావతి, తిరుపతి, వీబీ జీ రాం జీ పథకం-రూ. 8,365 కోట్లు, ఏపీ వెల్త్ ఫండ్ రూ. 100 కోట్లు, నేతన్నలకు ఉచిత విద్యుత్-పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమలు చేయనున్నట్లు తెలిపారు. దీంతో లక్ష కుటుంబాలకు లబ్ది చేకూరనుందన్నారు.


**పోలీసులకు 3 వేల కొత్త పోలీస్ వాహనాలు**

ఇక పాఠశాలలు, హాస్టళ్లల్లో మౌళిక సదుపాయాల కల్పన రూ. 1800 కోట్లు, ఎంఎస్ఎంఈలకు ప్రయోజనం కలిగేలా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ట్రేడ్స్ (బిల్ డిస్కౌంటింగ్ విధానానికి డిజిటల్ ప్లాట్ ఫాం) అమలు, క్వాంటం కంప్యూటింగ్- రూ. 638 కోట్లు, దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేయనున్నట్లు బండారు శ్రావణి శ్రీ చెప్పుకొచ్చారు. పోలీసులకు 3 వేల కొత్త పోలీస్ వాహనాలను అందించనున్నట్లు తెలిపారు. మొత్తం రూ.3,32,205 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో సంక్షేమం - 17 శాతం, విద్య- 11 శాతం, ఆర్థికం- 8 శాతం, పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి- 7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం - 6 శాతం, జలవనరులు- 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్- 4 శాతం, విద్యుత్ రంగం- 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు- 4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు...) - 15 శాతం కేటాయించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

# లాటీలతో వన్యమృగాలు బెదిరేనా..?





**ఓబులవారిపల్లి ఫిబ్రవరి14 రిపబ్లిక్ న్యూస్.**

ఓబులవారిపల్లె మండలం వై కోట శేషాచలం అటవీ ప్రాంతంలో, అత్యంత భీకరమైన గుండాలకోన అడవులో సంచరించే క్రూరమృగాలు కాఖీల లాటి లకు బెదిరేనా అనే భయాందోళన గుండాలకోనకు వెళ్లే భక్తుల్లో బాగానే ఉన్నట్లు తెలుస్తుంది. వీరిలో గుబులు ఇలా ఉంటే, కాఖీ అధికారులైన పోలీస్, ఫారెస్ట్ శ్రమాందోలన బాగా ఉన్నట్లు తెలుస్తుంది. గత ఏడాది గుండాల కొనకు నడక దారిన వెళ్ళిన భక్తులపై దాడి ని ఇప్పటికి ప్రజలు, భక్తులు, అధికారులు మరువలేకున్నారు. భయం నుంచి తెరుకో లేకున్నారు. గతాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీస్, ఫారెస్ట్ శాఖల అధికారులు ఈ ఏడాది శివరాత్రికి భారీగానే 150మందికి పైగా బందోబస్తును ఏర్పాటు చేయడం జరింది.అయినప్పటికి క్రూర మృగాలా సంచారాన్ని ఆపడం అన్నది అంత శులభం కాదనే అనుమానాలు కూడా కాఖీలలో లేకపోలేదు. అయితే ఒక వైపు ఉత్సవాన్ని ఆపలేక మరోవైపు భక్తులకు సరైన భరోసా ఇవ్వలేక ఎలాంటి అవ్వాంచనీయ సంఘటనలు జరగకుండా గుండా లేశ్వరుడే కాపాదాలనే పూజలు అధికారులు, కాఖీలు చేస్తున్న పరిస్థితులు లేకపోలేదు. అయితే ఏది ఏమైనప్పటికి భక్తులకు భరోసానిచ్చి పూజలు కు సహకరించడం తప్పనిసరిగా మారింది. వన్య మృగాల సంచారాన్ని ముందస్తుగా అదుపు చేసేందుకు ఏవైనా శబ్దాలతో కూడిన చర్యలు తీసుకుంటే ఎక్కడో దూరంగా వున్న మృగాలుభక్తులు తిరిగే ప్రదేశాలకు వస్తా యోమో ననే అనుమానం ఒక వైపు, అలా చేయక పోతే గుడి పరిసర ప్రాంతాలలో తిరుగుతున్నాయనే అనుమానాలు మరోవైపు అధికారులను వేదించక తప్పడం లేదు. వన్య, క్రూర మృగాలు కనపడితే వాటిపై కాల్పులు జరుపకూడదు. అలాగని భక్తులకు భయం కలగకూడదు. ఇలాంటి పరిస్థితులలో వారి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా ఉంది. ఏదైతే నేమి వీరికి భక్తులను కాపాడేందుకు వేట తప్పనిసరిగా బందోబస్తు రూపంలో మారింది. శాఖల అధికారులు వారి వారి మార్గాలలో భక్తులకు భరోసా కల్పిస్తూ బాధ్యతలు తప్పనిసరి అనే మిమాంసలో బందోబస్తులో నిమగ్నమైనట్లు తెలుస్తోంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# దామోదర సంజీవయ్య 105వ జయంతి వేడుకలు


### అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య

### దామోదరం సంజీవయ్య జాతికి అందించిన సేవలు చిరస్మరణీయం -జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్



**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 14( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి డిఆర్ఓతో పాటు కలెక్టరేట్ ఏఓ సుభాకర్ రావు, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘాల నాయకులు, సఫాయి కర్మచార కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చిన తర్వాత దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి దామోదరం సంజీవయ్యని అన్నారు. కష్టకాలంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి అనేక సవాలను ఎదుర్కొని తొలి దళిత ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన వ్యక్తి కాకుండా భారత ప్రభుత్వంలో కార్మిక పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నత పదవులు అలంకరించి దేశానికి అనేక సేవలందించారని కొనియాడారు. కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో జన్మించిన తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దళిత పేద వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయ వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు ఆనాడే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలుకు కృషి చేసిన దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులన్నారు.కర్నూలు జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు ఆరోజుల్లోనే గాజులదిన్నె ప్రాజెక్టు, వరదరాజస్వామి గుడి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి సాగు, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారన్నారు. కార్మిక శాఖ మంత్రిగా, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అనేక వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కృషి చేశారన్నారు. నీతి, నిజాయితీ, స్వశక్తితో ఉన్నత పదవులను అధిరోహించి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా ప్రజల్లో నిలిచారన్నారు దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేయడంతో పాటు పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారని డిఆర్ఓ తెలిపారు.అంతకుముందు దళిత సంఘాల నాయకులు దళితుల సంక్షేమం కోసం దామోదరం సంజీవయ్య చేసిన సేవలను వివరించారు.

# ఎస్ టి యు అన్నమయ్య జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా లింగమూర్తి యాదవ్



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 రిపబ్లిక్ న్యూస్**
అన్నమయ్య జిల్లా ఎస్ టి యు అసోసియేట్ అధ్యక్షుడిగా చౌడేపల్లి మండలానికి చెందిన లింగమూర్తి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో చౌడేపల్లి మండలం నుండి లింగమూర్తి యాదవ్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ సంఘ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కరణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేయడం జరిగినది. అసోసియేట్ తో పాటు చౌడేపల్లి మండలానికి జిల్లా నూతన కార్యవర్గంలో కార్యదర్శిగా అంజలి,ఆర్థిక కమిటీ సభ్యులుగా పి. ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.బి. మురళీమోహన్, సిపిఎస్ కమిటీ సభ్యులుగా జి .మునిరాజ , జి. రవీంద్ర, సాంస్కృతిక ప్రచార కమిటీ కన్వీనర్ గా డి. నారాయణ యాదవ్, ప్రచార కమిటీ సభ్యులుగా సి. నాగరాజ లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగినది. చౌడేపల్లి మండలం నుండి జిల్లా నూతన కార్యవర్గంలో 8 మందికి చోటు దాక్కడం చాలా ఆనందంగా ఉందని మండల ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ మృత్యుంజయస్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ సర్పంచ్ గాజులపద్మావతమ్మ కుటుంబ సభ్యులు



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండల కేంద్రంలో వెలిసిన శ్రీ అభీష్టత మృతుంజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబ్ అవుతోంది ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు మాజీ సర్పంచ్ శ్రీమతి గాజుల పద్మావతమ్మ కుటుంబ సభ్యులు శిరీష రాధాకృష్ణన్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు పూజా సామాగ్రి తోమాలలు విభూది లింగాలను ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులకు అందజేశారు ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలతో పాటు పూజా సామాగ్రి విభూది లింగాలు తోమాలను అందజేయడం ఆనవాయితీగా వస్తుందని శిరీష రాధాకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో కళ్యాణ కట్టను పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 14( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం సమగ్రంగా పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ కట్ట (ముండన మండపం) వద్ద ఏర్పాటు చేసినసదుపాయాలను స్వయంగా సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కళ్యాణ కట్టలో భక్తులకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్, అక్కడి టాయిలెట్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా, దుస్తులు మార్చుకునే గదులు సరైన విధంగా నిర్వహిస్తున్నారా, తగినంత నీటి సౌకర్యం ఉందా అనే అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. శుభ్రత, పారిశుధ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.భక్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారు ఏ ప్రాంతాల నుండి వచ్చారో తెలుసుకున్నారు. గుండు గీయించుకునే భక్తుల నుండి ఎంత రుసుము వసూలు చేస్తున్నారో, రశీదులు జారీ చేస్తున్నారా, క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో వివరాలు ఆరా తీశారు. నిర్ణయించిన చార్జీలకన్నా అధికంగా వసూలు చేయరాదని, భక్తులకు పారదర్శకమైన సేవలు అందించాలన్నారు. మహా శివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున, కళ్యాణ కట్ట వద్ద అదనపు సిబ్బంది నియామకం, తాగునీరు, కూర్చునే సౌకర్యం, భద్రతా చర్యలు మరింత బలోపేతం చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల పై పని వత్తిడి తగ్గించాలి

### రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్




**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 14, (రిపబ్లిక్ న్యూస్):**
పంచాయతీ అభివృద్ధి అధికారుల పై పని వత్తిడి తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ అభివృద్ధి అధికారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం రూరల్ మండల కార్యాలయం నందు జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారులు సమావేశం నిర్వహించారు.

**పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో ఒక్కటే వత్తిడి**

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి అధికారులు పైన పని వత్తిడి, పన్నులు వసూలు టార్గెట్, సర్వే ల వత్తిడి తదితర విషయాలు పైన సమావేశంలో చర్చించారు. అదే విధంగా ఏ డిపార్ట్మెంట్ లో లేని పని వత్తిడి, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో ఒక్కటే అధికారులు వత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా పని వత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. లేని యెడల భవిష్యత్ లో పంచాయతీ అభివృద్ధి అధికారులు తదుపరి కార్యాచరణ ప్రకటించి ప్రభుత్వానికి సహాయ నిరాకరణ దిశగా ముందుకు సాగుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ అభివృద్ధి అధికారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారులు అరుణ్,రాఘవ, రవి, సర్దార్ వలి, రామాంజినేయులు, పవన్, చరణ్, గోవిందా రెడ్డి, వెంకట్ రెడ్డి, అభిదుల, కుళ్లాయి, గోపాల్ రెడ్డి, దివాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు గదుల కేటాయింపులపై జిల్లా కలెక్టర్ సమగ్ర పరిశీలన





**నంద్యాల బ్యూరో ఫిబ్రవరి 14 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం వద్దకు భారీగా తరలివస్తున్న భక్తులకు సరైన వసతి సదుపాయాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ శనివారం పరిశీలించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ మరియు కౌంటర్ విధానాల ద్వారా గదుల కేటాయింపు పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్న విషయంపై వారు సమీక్ష నిర్వహించారు. ముందస్తుగా బుక్ చేసుకున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గదులు అందుతున్నాయా, ప్రత్యేక కౌంటర్లు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశాలను పరిశీలించారు. అలాగే ఉచిత, చెల్లింపు వసతి గృహాలు, చౌల్ట్రిలు, డార్మిటరీల వద్ద పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలతో వచ్చే కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గదుల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. భక్తులు మధ్యవర్తులను నమ్మకూడదని, అధికారిక కౌంటర్లు లేదా ఆన్‌లైన్ విధానాల ద్వారానే గదులు పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా లక్షలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన వసతి కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి శివరాత్రి ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి నంద్యాల





**బ్యూరో ఫిబ్రవరి 14 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా ఆలయ ప్రాంగణం, క్యూలైన్లు, పాతాళగంగ స్నాన ఘట్టాలు, వసతి గృహాలు, ప్రధాన రహదారులు తదితర ప్రాంతాల్లో పరిస్థితులను జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టాలని, ప్రతి స్లాట్‌లో దర్శనాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, అన్నప్రసాదం, వైద్య సేవలు, శానిటేషన్, లైటింగ్ వంటి మౌలిక వసతులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా అధికారులను అప్రమత్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ఫైర్ సిబ్బంది, వైద్య బృందాలు, పోలీసు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు శాఖ అధికారులకు సూచిస్తూ, భక్తుల వాహనాల పార్కింగ్‌కు తగిన స్థలాలు ఏర్పాటు చేసి, రవాణా అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు.

మహాశివరాత్రి పర్వదినం రోజున లక్షలాది మంది భక్తులు శ్రీశైలానికి తరలివస్తారని అంచనా ఉన్నందున, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు ఎస్పీ

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల నేపథ్యంలో కీలక అంశాలపై చర్చ





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 14)**

అనంతపురం జిల్లా గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్‌లో బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 14, 15 తేదీలలో జరుగుతున్న సందర్భంగా ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా కొనసాగుతున్న జాటోతు హుస్సేన్ నాయక్ అనంతపురానికి వెళుతూ శనివారం కర్నూలు ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మొక్కను అందజేశారు. జిల్లాలో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు వేగవంతం, బాధితులకు చట్టపరమైన సహాయం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు పట్టణ సీఐలు నాగరాజారావు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడీతో "చంద్రబాబు వెన్నుపోటు"

- ఆత్మస్తుతి పరనిందకే బడ్జెట్ పరిమితం
- సూపర్ సిక్స్ హామీల్లో "ఆడబిడ్డ నిధి"కి మంగళం
- నిరుద్యోగ భృతి "ఊసే లేని దుస్థితి"
- ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకూ మోసం
- అన్నదాతలను మరోసారి "దగా" చేసిన "ప్రభుత్వం"
- బ్రాండ్ బాబుతో.. అప్పులాంధ్ర.. నేరాంధ్ర
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత ధ్వజం




**అనంతపురం క్లాక్ టవర్, ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్):**

ఆత్మస్తుతి పరనిందకే రాష్ట్ర బడ్జెట్ ప్రసంగం పరిమితం అయ్యిందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 20262027 బడ్జెట్ అంకెల గారడీగా మారిందని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేశామని మంత్రి పయ్యావుల చెప్పడం మరోసారి ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో 19 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారని, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, లేని పక్షంలో ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని సూపర్ సిక్స్‌లో పెట్టి బడ్జెట్‌లో మాత్రం పైసా విదలచ్చలేదన్నారు. కీలకమైన హామీలు అమలు చేయకుండా సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామనడం చంద్రబాబు వెన్నుపోటుకు మరో నిదర్శనమన్నారు. గత ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని తెలిపారు. "చంద్రబాబు వల్ల స్వర్ణాంధ్ర సాకారం అవుతోంది.. నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగం మెరుగవుతోంది.. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి పరుగు పెడుతోంది" అంటూ సొంత "డబ్బా కొట్టుకున్నారని" విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గడిచిన 20 నెలల్లో ఈ రాష్ట్రంలో స్వర్ణాంధ్ర కాదు.. నేరాంధ్ర... అప్పులాంధ్ర.. కబ్జాంధ్ర.. దోపిడీఆంధ్ర సాకారం అయ్యాయని చురకలంటించారు. ఏరుదాటే వరకు ఓడ మల్లన్న.. ఏరుదాటాక బోడిమల్లన్న అనేలా చంద్రబాబు పాలన సాగుతోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వైఎస్ జగన్ పేరు ఎత్తనిదే చంద్రబాబుకు పూట గడవడం లేదని.. చివరకు బడ్జెట్ ప్రసంగంలోనూ గత ప్రభుత్వం..గత ప్రభుత్వం అంటూ విమర్శలు చేయడానికే పరిమితం అయ్యారని విమర్శించారు. ఈ బడ్జెట్‌లో మరోసారి రైతులకు అన్యాయం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని 2024లో అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది ఎగ్గొట్టారన్నారు. గత ఏడాది బడ్జెట్‌లో రూ.6300 కోట్లు మాత్రమే కేటాయించి ఈ సారి రూ.6600 కోట్లు కేటాయించారన్నారు. వాస్తవానికి రాష్ట్రంలో 53.58 లక్షల మంది రైతులు ఉండగా సుమారు రూ.10,700 కోట్లు అవసరం అయితే బడ్జెట్‌లో కోత పెట్టారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కూడా ఈ ప్రభుత్వం మోసం చేసిందని, 12వ పీఆర్సీ గురించి బడ్జెట్ ప్రసంగంలో కనీస ప్రస్తావన లేదని తెలిపారు.

# పుల్వామా అమర జవాన్లకు కొవ్వొత్తుల వెలుగులో ఘన నివాళులు

## యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం, జాప్, తెలకపల్లి నరసింహయ్య గ్రంథాలయం ఆధ్వర్యంలో ర్యాలీ




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 14)**

2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపంలో) కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఈ దాడి కారణంగా 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)ఖిరి సైనికులు, ఒక ఉగ్రవాది మరణించారు అమరులైన వీర జవాన్లకు యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్), జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్), తెలకపల్లి నరసింహయ్య గ్రంథాలయం కమిటీల ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ గాంధీ విగ్రహం, కల్లూరు చెన్నమ్మ సర్కిల్ వరకు కొనసాగింది. గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వి. విజయ్ కుమార్ అధ్యక్షతన సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా యుజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్, నగర అధ్యక్షులు పి. నాగేంద్రుడు, ప్రజా సంఘం నాయకులు క్రాంతి కుమార్, తెలకపల్లి నరసింహయ్య గ్రంథాలయం ముజఫర్ నగర్ అధ్యక్షులు కె. ప్రభాకర్, ఉపాధ్యక్షులు బి. ఆజాద్, జాప్ నగర అధ్యక్షులు శివశంకర్ తదితరులు మాట్లాడారు.


పుల్వామా దాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడిందని వారు పేర్కొన్నారు. ఈ ఘటనను దేశ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఉగ్రవాదాన్ని కట్టడి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


ఈ కార్యక్రమంలో యుజెఎఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున, వై. వెంకటేశ్వర్ల రెడ్డి, కల్లూరు మండలం అధ్యక్షులు మధుసూదన్, మాజీ అధ్యక్షులు పి.జి. వెంకటేశ్వర్లు, విజయ్ కరణ్, సుధాకర్, కందనవోలు తెలుగు దినపత్రిక ఎడిటర్ శ్రీనివాసులు, తెలకపల్లి నరసింహయ్య గ్రంథాలయం కమిటీ, ముజఫర్ నగర్ కార్యదర్శి వి. దనేష్, సహాయ కార్యదర్శి ఎం.సి. ఆనంద్, ఇతర జర్నలిస్టులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య విగ్రహావిష్కరణ

## కార్యక్రమంలో పాల్గొన్న మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మాల డైరెక్టర్ ఆంజనేయులు, కమలమ్మ, మాజీ ఎంపీ హర్షకుమార్





**శ్రీ సత్యసాయి ప్రతినిధి, ఫిబ్రవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**

మడకశిర పట్టణం ఆర్డీవో కార్యాలయం సర్కిల్ నందు భారతదేశంలో మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి సాహిత్య వేత్త దామోదరం సంజీవయ్య గారి 105 వ జన్మదిన సందర్భంగా ఆ మహనీయుని విగ్రహాన్ని మాల సోదరులు ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ , కుంచిటిగ ఒకలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాల డైరెక్టర్ ఆంజనేయులు, కమలమ్మ, మాజీ ఎంపీ హర్షకుమార్, బసవ నాగి దేవరాయ గురువులతో కలిసి మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు.

### పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్ లేని ముఖ్యమంత్రి సీటులో అధిరోహించి ముఖ్యమంత్రి కావడం దళిత జాతి ముద్దుబిడ్డ, దామోదరం సంజీవయ్య అని కొనియాడారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించే సమయంలో అనేకమైన సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో పెద్దపాడు గ్రామంలో జన్మించి అఖిలభారత కాంగ్రెస్ రెండుసార్లు అధ్యక్ష బాధ్యతలో నిర్వహించి తను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అవినీతి నిరోధక శాఖను ప్రవేశపెట్టి, కాపు సామాజిక వర్గం కోసం కాపు సమాజానికి రిజర్వేషన్ కల్పించిన మహా నాయకుడు అని అన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలను ఆకాంక్షలను కొనసాగిస్తూ బలహీనవర్గాల కోసం కృషి చేసిన మహనీయులు దామోదరం సంజీవయ్య అలాంటి మహనీయుల జీవిత చరిత్రను రాబోవు తరానికి తెలిసే విధంగా విగ్రహాలను ఏర్పాటు చేసి వారు అవలంబించినటువంటి మార్గదర్శకాలను రాబోవు తరాలకు తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అంటరానితనం వివక్షత ఆణిచివేత వంటి సమయంలో మంచి విద్యావంతులుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్ర మంత్రివర్గంలోనూ, దేశ మంత్రివర్గంలోనూ పనిచేసి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో మాల కుటుంబ సభ్యులు, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, పట్టణ కన్వీనర్ నాగరాజు, బిజెపి నాయకులు బసవరాజు, బిజెపి జనసేన టిడిపి నాయకులు, గుమ్మగట్టు ఈశ్వరయ్య, గడ్డం శ్రీనివాసులు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులు

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి మహోత్సవం

## కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, డిఆర్ఓ ఏ.మలోల, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, కార్పొరేషన్ డైరెక్టర్లు, తదితరులు..







**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి మహోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, డిఆర్ఓ ఏ.మలోల, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, పద్మశాల వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ పి.లక్ష్మీ నరసింహులు, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పవన్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామ్మోహన్ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఎ.బాలకొండయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా దామోదరం సంజీవయ్య గారి చిత్రపటానికి జెసి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, డిఆర్ఓ, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

### మన హక్కులు మనం కాపాడుకోవాలి

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి మహోత్సవం కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. దామోదరం సంజీవయ్య రాష్టానికి రెండవ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి అని అన్నారు. 1920లో కుల వివక్ష ఎక్కువుగా ఉండేదని, వారు ఆనాడు పడిన కష్టాలను మాటల్లో చెప్పుకోలేమని, మన హక్కులు మనం కాపాడుకోవాలని, పేద కుటుంబంలో ఆయన జన్మించి ఎన్నో పదవులు చేపట్టారని, దామోదరం సంజీవయ్య గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులన్నారు. విద్యార్థులకు చదువు ఎంతో అవసరం.. కష్టపడి చదవాలి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలు

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి మహోత్సవం నిర్వహించడం జరుగుతోందని, ఇది సంతోషించదగ్గ విషయమన్నారు. ఒక పేద కుటుంబ నుండి వచ్చిన గొప్ప వ్యక్తి దామోదరం సంజీవయ్య అని, ఆయన ఎన్నో కష్టాలు, అవమానాలు పడ్డారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారన్నారు. ఎన్నో గొప్ప పదవులు అలంకరించారన్నారు. దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులు అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి ఉన్నత పదవులు అలంకరించాలని, ప్రభుత్వం ఎన్నో ప్రజాహిత, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

### సంజీవయ్య అడుగు జాడల్లో మనమందరం నడవాలి

ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య అడుగు జాడల్లో మనమందరం నడవాలన్నారు. ఈరోజు సమాజంలో అనేక అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ నిజాయితీ, కృషి, పట్టుదలతో గొప్పవారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు దాస్, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

## స్టేట్ సెక్రటరీ శ్రీనివాసులు




**అనంతపురం ప్రతినిధి, ఫిబ్రవరి 14, (రిపబ్లిక్ న్యూస్):**

మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం ఆర్ట్స్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, స్టేట్ సెక్రటరీ శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం, ప్రజాసేవ వంటి విలువలను సమాజంలో నెలకొల్పిన మహనీయులని, భారత రాజకీయ చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన మహానుభావుడు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దామోదరం సంజీవయ్య గారిని స్మరించుకోవడం గర్వకారణమన్నారు. 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లాలో సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన, తన ప్రతిభా, పట్టుదలతో ఉన్నత స్థానాలను అధిరోహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మజ, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.స్వామి నాయక్, జిల్లా గ్రంథాలయ అధికారి కమ్మన్న, బి ఎస్ పి అధ్యక్షుడు గద్దల నాగభూషణం, బి సి కే అధ్యక్షుడు రమేష్, వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు, అసోసియేషన్ ప్రెసిడెంట్ పాల్ , ట్రెజరర్ నరేష్ , వరలక్ష్మి, శ్రీదేవి, యోహన్ , నాగన్న, జింకల నరసింహులు, శ్రీపతి, శ్వేత వాహన, రమేష్, షేక్షావలి, నాగేంద్ర, నంద నాయక్, జాన్ వెస్లీ గారు, రాజ్ కుమార్, వినోద్, డాక్టర్ నాగేంద్ర నాయక్, పవన్, హరి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# శంఖు మీద శివయ్య సూక్ష్మ చిత్రాలు





**నంద్యాల ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ మహ శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని చిన్న శంఖు మీద చుట్టూ ఆక్రాలిక్ పెయింటింగ్స్ తో మైక్రో బ్రష్ ల ద్వారా శివుని యొక్క కొన్ని ప్రధాన అంశాలు చూపించారు. ఈ చిత్రం వేయడానికి 5 గంటల సమయం పట్టిందని అన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ క్షీరసాగరమథనం అంటే అమృతం కోసం దేవతలు, రాక్షసులు మందర అనే పర్వతాన్ని కవ్వంగా చేసుకొని, సర్ప రాజైన వాసుకీని తాడుగా చేసుకొని పాల సముద్రాన్ని చిలికారు. మందర పర్వతం మునిగి పోకుండా శ్రీ మహా విష్ణువు కుర్మా (తాబేలు )అవతారం దాల్చి తన వీపుపై మోసాడు. క్షీర సాగర మథనం చేస్తున్నప్పుడు కాల కూట విషం వస్తుంది. ఇది సృష్టి మొత్తాన్ని నాశనం చేయగల భయంకరమైన విషం. అటువంటి విషాన్ని పరమ శివుడు తన శంఖం ద్వారా విషాన్ని మింగి తన గొంతులో నిలుపుకొని సృష్టి ని కాపాడుతాడు. గొంతులో విషాన్ని నిలుపుకున్నాడు కాబట్టి గొంతు దగ్గర నీలంగా మారుతుంది. అందుకే శివున్ని నీలకంఠ, గరళ కంఠ అని పిలుస్తారు. శివుడు చేసిన త్యాగం వలన సృష్టి నాశనం కాకుండా నిలిచింది. అలాగే ఈ చిత్రం లో శివ పార్వతుల అర్ధనారీశ్వర రూపాన్ని, మరియు మహా శివరాత్రి రోజునే శివ పార్వతుల వివాహం జరిగింది కాబట్టి శివ పార్వతుల వివాహం, మహా విష్ణువు, బ్రహ్మ దేవుడు, తదితరులు వున్నట్లు వేశాను. మరియు పవిత్రమైన ద్వాదశ జ్యోతిర్లింగాలు, ఓం ఆకార అక్షరాలు ఇలా శివయ్య యొక్క ప్రాధాన్యత గురించి చిన్న శంఖు లో చూపించాను. నేను శివయ్య భక్తుని కాబట్టి ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజున వినూత్న మైన రీతిలో బొమ్మలు వేస్తువుంటాను. ఈసారి క్షీర సాగరమథనం నుండి వచ్చే కాల కూట విషాన్ని శివుడు తన శంఖం ద్వారా తన గొంతులో నిలుపుకున్నాడు కాబట్టి చిన్న శంఖులోనే ఈ సూక్ష్మ చిత్రాలన్ని వేశాను. అందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు. భక్తులందరికి ఆ పరమ శివుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను.

# గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి దర్శనం కు మార్గం సుగమం

## మంత్రి ఫరూక్ విజ్ఞప్తితో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

### రెండు రోజులు అటవీ మార్గంలో రాకపోకలకు అనుమతి -డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ఫరూక్

**అమరావతి ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల- మార్కాపురం జిల్లా సరిహద్దులో ఉన్న నాగార్జునసాగర్-శ్రీశైలం పులుల అభయారణ్యంలో ఉన్న శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు వెళ్లేందుకు మార్గం సుగమం అయింది. రెండు జిల్లాల సరిహద్దులో ఉన్న గుండ్లబ్రహ్మేశ్వర క్షేత్రానికి దశాబ్దాల కాలం నుంచి ఎంతో పురాతనమైన ప్రాశస్యత నేపథ్యం ఉంది. అశ్వత్థామ మహర్షి చేత ప్రతిష్టించబడిన స్వయంభూ శివలింగ క్షేత్రంగా గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి క్షేత్రానికి ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత, పురాతన నేపథ్యం ఉంది. ఏడాదిలో కేవలం శివరాత్రి పర్వదినాల్లో, రెండు రోజులు మాత్రమే భక్తుల సందర్శనార్థం మాత్రమే భక్తుల రాకపోకలకు అటవీ శాఖ షరతులతో కూడిన రాకపోకలకు అనుమతి ఇవ్వడం జరుగుతున్నది. ఈ ఏడాది పులుల లెక్కింపు కారణంగా అటవీశాఖ రాకపోకలకు అనుమతులు ఇవ్వలేదు.

### పులుల లెక్కింపు ప్రక్రియతో నెలకొన్న సందిగ్ధత

నాగార్జునసాగర్- శ్రీశైలం పులుల అభయారణ్యం (ఎన్. ఎస్. ఆర్. టి) లో గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయానికి మహా శివరాత్రి మినహా మిగతా రోజుల్లో మనుషులు, వాహనాల రాకపోకలకు అనుమతించరు. పులులతో పాటు ఇతర అరుదైన జంతు, పశుపక్షాదుల సంరక్షణకు ఆటంకం ఏర్పడకుండా అటవీశాఖ కట్టుదిట్టమైన చర్యలు అమలు చేయడం జరుగుతున్నది. ఈ కారణంగానే ప్రతి సంవత్సరం కేవలం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు



రోజులపాటు భక్తుల రాకపోకలకు షరతులతో కూడిన అనుమతి ఇవ్వడం జరుగుతోంది. అయితే ఈ ఏడాది పులుల లెక్కింపు ప్రక్రియ కారణంగా కారణంగా గుండ్ల బ్రహ్మేశ్వరం కు భక్తులకు అనుమతి ఇవ్వడంపై సందిగ్ధత ఏర్పడింది.

### మంత్రి ఫరూక్ విజ్ఞప్తితో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

మహాశివరాత్రి సందర్భంగా నంద్యాల-మార్కాపురం జిల్లా సరిహద్దు నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వు అటవీ ప్రాంతంలో ఉన్న గుండ్ల బ్రహ్మేశ్వరం (జి బి యం) ఆలయ సందర్శనకు రెండు రోజులు అనుమతి లభించింది. పులుల లెక్కింపు ప్రక్రియ కారణంగా భక్తుల సందర్శనకు మొదట అటవీశాఖ అనుమతులు ఇవ్వలేదు. ఈ విషయంపై శివరాత్రికి క్రమం తప్పకుండా గుండ్ల బ్రహ్మేశ్వరానికి వెళ్లే భక్తులు పలువురు అమరావతికి వచ్చి రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి సమస్యను తెలిపారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా గుండ్ల బ్రహ్మహేశ్వర క్షేత్రానికి వెళ్లేందుకు రెండు రోజులపాటు అనుమతి ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు రాతపూర్వక విజ్ఞప్తిని మంత్రి ఫరూక్ అందజేశారు. మంత్రి ఫరూక్ విజ్ఞప్తిపై చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించడంతో ఈ ఏడాది నెలకొన్న సందిగ్ధత వీడింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 14,15 వ తేదీల్లో జిబి యం కు వెళ్లేందుకు భక్తులకు అనుమతి ఇస్తూ అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్. పి.వి.చలపతిరావు ఉత్తర్వులు జారీ చేశారు. స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు. అటవీశాఖ నిబంధనలకు అనుగుణంగా భక్తులు గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయాన్ని సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి క్షేత్రం కు మహాశివరాత్రికి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా మార్గం సుగమం చేయించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

### గుండ్ల బ్రహ్మేశ్వరం కు నాలుగు మార్గాలు

దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన గుండ్ల బ్రహ్మేశ్వరం క్షేత్రానికి చేరుకునే మార్గాలు ఇవే.

1.నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామం అక్కడి నుంచి ట్రాక్టర్ల సాయంతో కొండ మొక్క అనే ప్రదేశం వరకు స్థానికులు చేరవేస్తారు. అక్కడి నుంచి పది కిలోమీటర్లు నడిస్తే క్షేత్రం చేరుకోవచ్చు.

2. బండి ఆత్మకూరు మండలం నారాయణపురం నుంచి మొత్తం 22 కిలోమీటర్లు ఉంటుంది.

3.నంద్యాల- గిద్దలూరు మార్గంలో దిగువమెట్ట నుంచి జీపులు, ట్రాక్టర్లు కాలినడకన 20 కిలోమీటర్లు ప్రయాణిస్తే గుండ్ల పరమేశ్వరం చేరవచ్చు.

4.మార్కాపురం జిల్లా గిద్దలూరు తాలూకా అర్ధవీడు మండలం పాపినేని పల్లె గ్రామం నుంచి వాహనాల్లో కాలినడకన సుమారు 25 కిలోమీటర్ల ప్రయాణించి గుండ్ల బ్రహ్మేశ్వరం చేరవచ్చు.



# న్యాయ శాఖకు రూ. 1352 కోట్లు కేటాయింపు

### సుపరిపాలన అందించడంలో న్యాయశాఖ పాత్ర కీలకం

### రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి ఫిబ్రవరి14 (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న న్యాయశాఖకు న్యాయ పాలన కోసం బడ్జెట్ లో రూ. 1352.49కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. న్యాయ శాఖకు సంబంధించి గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో రూ. 1222.03 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్ లో అదనంగా రూ. 130.46 కోట్లు కేటాయించి మొత్తం రూ. 1352.49 కోట్లతో




బడ్జెట్ ప్రకటించడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. హైకోర్టు భవన పనుల నిమిత్తం రూ. 30 కోట్లు, న్యాయవాదుల సంక్షేమ సంఘాల కోసం రూ. 32 కోట్లు, బాధితుల పరిహార పథకం కోసం రూ. 2 కోట్లు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కోర్టు భవనాల నిర్మాణాలు, ఇతర మౌళిక వసతుల కల్పన కోసం రూ. 180.50 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ పటిష్టతకు, న్యాయవాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో 27 కోర్టు హాల్లు, 15 నివాస గృహ సముదాయాల నిర్మాణానికి రూ 216.27 కోట్ల పరిపాలన అనుమతులను ఇవ్వడంతో పాటు న్యాయవాదుల సంక్షేమం కోసం మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ. 46 కోట్ల మొత్తాన్ని 1150 మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు అందించడం జరిగిందన్నారు. న్యాయమూర్తుల సామర్థ్యాన్ని పెంపొందిచేందుకు జ్యూడిషల్ అకాడమీ ద్వారా 19 శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి 3998 మంది న్యాయ మూర్తులకు శిక్షణ ఇచ్చినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

# జిల్లా స్థాయి చెస్ విజేతలకు బహుమతి ప్రదానం

### అండర్ 9,అండర్ 7 కేటగిరిలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీలు

### . జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు: డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎన్ ఆర్ జి చెస్ అకాడమీ లో ఏడు సంవత్సరాల లోపు మరియు తొమ్మిది సంవత్సరాల లోపు క్రీడాకారులకు నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో విజేతలకు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ జి.రవికృష్ణ, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు ఈ సంవత్సరం జరగబోయే రాష్ట్రస్థాయి 7 సంవత్సరాల లోపు,9 సంవత్సరాల లోపు పోటీలలో జిల్లా జట్టు తరపున పాల్గొంటారని డాక్టర్ రవికృష్ణ,రామసుబ్బారెడ్డి తెలిపారు. చిన్న వయసులోనే చదరంగం నేర్చుకుని పోటీలలో పాల్గొనడం ద్వారా, వారి ఆసక్తిని,సాధన బట్టి త్వరిత గతిన రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.




అండర్ 7, అండర్ 9 నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలలో బహుమతులు అందుకున్న క్రీడాకారులతో జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, రామ సుబ్బారెడ్డి.

**విజేతల వివరాలు:**అండర్ 7 బాలుర విభాగంలో మొదటి స్థానం తనీష్,రెండవ స్థానం వశిష్ట సాధించగా,అండర్ 9 బాలుర విభాగంలో మొదటి స్థానం వాసుదేవ్ వల్లభ,రెండవ స్థానం అచ్యుతానంద సాయి విజేతలుగా నిలిచారు. అండర్ 9 బాలికల విభాగంలో మొదటి స్థానం లక్ష్మీ గీతిక,రెండవ స్థానం మోక్షిత, మూడవ స్థానం గగనశ్రీ విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.

**తదుపరి స్థానాలు సాధించి పతకాలు అందుకున్న వారు:**
మయాంక్ యాదవ్ , సుప్ర దీప్, ధనుష్ రాయల్, నరసింహారెడ్డి,తనీష్,శశాంక్, నాగచైతన్య,సరోజ్,ఆయాన్ లు పథకం సాధించారు

# శివరాత్రి రోజున 1.50 లక్షల మంది భక్తుల దర్శనానికి విస్తృత ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 13 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివరాత్రి రోజున సుమారు 1.50 లక్షల మంది భక్తులు శ్రీశైలానికి తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఆలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శివరాత్రి రోజున సుమారు 20 గంటల వ్యవధిలో భక్తులు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా దర్శనం చేసుకునే విధంగా సమగ్ర ప్రణాళిక అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులు అర్ధగంట వ్యవధిలోనే శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం లో స్వామివారి, అమ్మవార్ల దర్శనం పూర్తి చేసుకునేలా



క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లు, ప్రసాద పంపిణీ వ్యవస్థలను సమర్థవంతంగా ఏర్పాటు చేశామని తెలిపారు. దర్శనం అనంతరం భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. శుక్రవారం రోజున దాదాపు 80 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకోవడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారి ప్రసాదం, దేవస్థాన భోజన వసతి అందించి సాఫీగా నిర్వహించగలిగామని కలెక్టర్ వివరించారు. బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు భక్తులు ఇదే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే దృష్ట్యా టోల్ గేట్ రుసుము మినహాయింపు, రాత్రి వేళల్లో ప్రయాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. అటవీ మార్గంలో పాదయాత్రగా వచ్చే భక్తుల సౌకర్యార్థం 13 ప్రాంతాల్లో త్రాగునీరు, అన్నదానం, వైద్య సేవలు, చలువ పందిళ్లు తదితర సదుపాయాలతో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అటవీ మార్గంలో ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే చికిత్స అందించేందుకు 7 అంబులెన్సులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అవసరమైతే స్ట్రెచర్ల ద్వారా సమీప ఆసుపత్రులకు తరలించే చర్యలు కూడా చేపట్టినట్లు చెప్పారు. అటవీ ప్రాంతంలో ప్రయాణించే భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ శివనామస్మరణతో దర్శనం పూర్తి చేసుకుని సురక్షితంగా స్వస్థలాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# సేవాలాల్ జయంతి వేడుకలలో పటిష్ట చర్యలు చేపట్టండి

### పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశాలు

**అనంతపురం క్రైమ్,**
**ఫిబ్రవరి 14, (రిపబ్లిక్ న్యూస్):**
గుత్తి మండలం సేవాఘడ్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలలో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐ పి ఎస్ ఆదేశించారు.

ఈనెల 15 న జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయన శనివారం సేవాఘడ్ ను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, బందోబస్తును సమీక్షించారు. ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండీ భారీగా ప్రజలు,



ప్రముఖులు విచ్చేస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వేడుకలలో పోలీసు అధికారులు, సిబ్బంది ఏమి చేయాలో ఏమి చేయకూడదో దిశానిర్దేశం చేశారు. సిసికెమెరాలు, డ్రోన్ల పర్యవేక్షణ పక్కాగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ కు అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ గారి వెంట గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, పలువురు సి.ఐ లు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com